ప్రజా

# రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి

పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -76 పేజీలు - 08 వెల - 06/-

శనివారం 28 జూన్ 2025


# ప్రపంచస్థాయి టూరిజం..!




## టూరిజం కాన్క్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) టూరిజం కాన్క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

- గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా: సీఎం చంద్రబాబు
- ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు
- వెల్‌నెస్, హ్యాపీనెస్ డెస్టినేషన్‌గా ఏపీని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ
- రాష్ట్ర పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్‌కు బాధ్యతలు
- పెట్టుబడిదారులకు గంటల్లోనే అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాల వెల్లువ
- నాలుగేళ్లలో హోటల్ గదుల సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యం

2లో




## తొందరపాటు చర్యలొద్దు..

- సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట
- నిందితులపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం
- ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు
- జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ
- కేసు తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా

2లో

## ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ 4.0 ప్రకటన

### 2025 నుంచి 2030 వరకు ఈ కొత్త విధానం అమలు

- రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
- వచ్చే ఐదేళ్లలో లక్ష మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని టార్గెట్
- ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 23 వేల ఎకరాల గుర్తింపు
- పెట్టుబడులకు వేగంగా అనుమతుల కోసం సింగిల్ డెస్క్ విధానం



2లో

## కర్నూలు జిల్లాలో రిలయన్స్ భారీ ప్లాంట్..

- రూ.1622 కోట్లతో కూల్ డ్రింక్స్ తయారీ!
- శీతలపానీయాలు, జ్యూస్‌ల తయారీ యూనిట్
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1200 మంది స్థానికులకు ఉపాధి
- 80 ఎకరాల భూమి కేటాయించిన ఏపీ ప్రభుత్వం

అమరావతి **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్నూలు జిల్లా సమీపంలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా రూ. 1622 కోట్ల పెట్టుబడితో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివరాల్లోకి వెళితే, శీతలపానీయాలు, పండ్ల రసాలు, మరియు డ్రింకింగ్ వాటర్ తయారీకి సంబంధించిన పరిశ్రమను స్థాపించేందుకు రిలయన్స్ సంస్థ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది

మిగతాది 2లో...




## లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

- కోల్‌కతాలో దారుణం
- కాలేజీలోని సెక్యూరిటీ గార్డ్ గదిలోనే కిరాతకం
- ఓ విద్యార్థి ఘాతుకం.. మరో ఇద్దరి సహకారం
- వారిలో ఒకడు పూర్వ విద్యార్థి, తృణమూల్ కాంగ్రెస్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు
- బాధితురాలి తలపై హాకీ స్టిక్‌తో కొట్టి దారుణం
- ముగ్గురు నిందితుల అరెస్టు
- పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ దుమారం




6లో

## హైదరాబాద్‌లో ఐఏఎంసీకి రూ.350 కోట్ల భూకేటాయింపు రద్దు

### హైకోర్టు సంచలన తీర్పు



హైదరాబాద్ **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కు అత్యంత విలువైన ప్రాంతంలో చేసిన భూ కేటాయింపులను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీఓలను కొట్టివేస్తూ శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేటాయింపు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. మిగతాది 2లో...



## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

- జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్

2లో

## తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

- రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ
- దర్యాప్తు పురోగతి, నిందితుల పిటిషన్ల వివరాలు వెల్లడి
- విచారణకు నిందితులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణ
- సాక్షులను బెదిరిస్తున్నారని నివేదికలో పేర్కొన్న సిట్



అమరావతి **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది. మిగతాది 2లో...

# ప్రపంచస్థాయి టూరిజం..!

అమరావతి **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)**

భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళ్తున్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృధా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి,"



అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హోటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

**టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్**

ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు. మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.

# ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ 4.0 ప్రకటన

అమరావతి **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)**

ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 'ఏపీ ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ-4.0'ను ప్రకటించింది. 2025 నుంచి 2030 మధ్య కాలానికి వర్తించే ఈ సరికొత్త విధానం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కొత్త ఊపునివ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

లక్ష కోట్ల పెట్టుబడులు, లక్ష ఉద్యోగాలే లక్ష్యం

ఈ కొత్త విధానం ద్వారా వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి ఏకంగా రూ. లక్ష కోట్ల కొత్త పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించుకుంది. దీని ద్వారా సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు స్పష్టం చేసింది. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లోకి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (%మీవీజు%), స్టార్టప్‌లతో పాటు భారీ సంస్థలను కూడా ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో పార్కులు

పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఏరోస్పేస్, రక్షణ రంగ క్లస్టర్‌లను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే 23 వేల ఎకరాల భూమిని గుర్తించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. "హబ్ అండ్ స్పోక్" నమూనాలో ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. ఏపీఐఐసీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించి ఈ పార్కులను అభివృద్ధి చేస్తుంది. ఈ పార్కుల్లో పెట్టుబడులు పెట్టే సంస్థలకు అవసరమైన అప్రోచ్ రోడ్లు, నిరంతర విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులను ప్రభుత్వమే కల్పించనుంది. ఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వ, ప్రైవేటు భూములను వినియోగించుకోవడానికి అనుమతినిచ్చింది.

పెట్టుబడిదారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా అనుమతులు ఇచ్చేందుకు "సింగిల్ డెస్క్ అప్రూవల్" విధానాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా, పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, రాయితీలు కూడా ఇవ్వనున్నట్లు పాలసీలో స్పష్టంగా పేర్కొంది. ఈ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు లేదా కొత్త విధానం ప్రకటించే వరకు ఈ పాలసీ అమల్లో ఉంటుందని, ఇప్పటికే మంజూరు చేసిన ప్రయోజనాలను తగ్గించేది లేదని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

హైదరాబాద్ **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)**

మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించు కున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించ డంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ ˜యాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# భారత్‌తో భారీ వాణిజ్య ఒప్పందం

## నిన్ననే చైనాతో ఒప్పందంపై సంతకం చేశాం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్, **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)**

భారత్‌తో త్వరలో అతిపెద్ద వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం దిశగా జరుగుతున్న చర్చల్లో పురోగతి కనిపిస్తోందని తెలిపారు. గురువారం వైట్‌హౌజ్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. "అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఎవరైనా ఆసక్తి చూపుతున్నారా? అని అడిగారు కదా! ప్రతి దేశం అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవాలని, భాగస్వామ్యం కావాలని కోరుకుంటోంది. ప్రభుత్వ యంత్రాంగం దీనిపై రాత్రింబవళ్లు పనిచేస్తోంది. ఒప్పందాలు కుదుర్చుకునే ప్రక్రియ కొనసాగిస్తోంది. కొన్ని గొప్ప ఒప్పందాలు జరగబోతున్నాయి. నిన్ననే చైనాతో ఒప్పందంపై సంతకం చేశాం. భారత్‌తోనూ త్వరలో ఒప్పందం చేసుకోబోతున్నాం. అది భారీ స్థాయిలో ఉండబోతోంది.." అని ట్రంప్ వెల్లడించారు. అలాగని అన్ని దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోబోమని చెప్పారు. కొందరికి ఒక లేఖ రాసి ధన్యవాదాలు చెబుతామని.. వారు 25శాతమో, 35శాతమో, 45శాతమో పన్ను కట్టాల్సి ఉంటుందని స్పష్టం చేస్తామని పేర్కొన్నారు. కానీ తమవాళ్లు ఇలా చేయాలని కోరుకోవడం లేదని, ఎక్కువ ఒప్పందాలు కుదుర్చుకోవాలని కోరుకుంటున్నారని వెల్లడించారు. అయితే చైనాతో ఒప్పందంలోని అంశాలేమీ ట్రంప్ వెల్లడించలేదు. మరోవైపు కొన్ని నియంత్రిత ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసేందుకు అనుమతిస్తామని.. చైనాకు వ్యతిరేకంగా అమెరికా చేపట్టిన చర్యలను అమెరికా వెనక్కి తీసుకుంటుందని పేర్కొంటూ చైనా వాణిజ్యశాఖ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేసింది. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు





వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలోని భారత బృందం గురువారమే వాషింగ్టన్‌కు చేరుకుంది. ట్రంప్ సుంకాల ప్రకటన నేపథ్యంలో.. ద్వైపాక్షిక ఒప్పందంపై ఇరు దేశాల మధ్య కొన్ని నెలలుగా చర్చలు జరుగుతున్నాయి. సుంకాల అమలుకోసం పెట్టుకున్న గడువు జూలై 9వ తేదీ నాటికి ఒప్పందం కుదుర్చుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. యాపిల్స్, నట్స్, కొన్ని రకాల జన్యుమార్పిడి వ్యవసాయ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు, పలు రకాల పారిశ్రామిక ఉత్పత్తులు, ఎలక్ట్రిక్ వాహనాలు, మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు మినహాయించాలని అమెరికా కోరుతుంది. ఇందులో వ్యవసాయ, పాడి దిగుమతుల విషయంలో కస్టమ్స్ పన్నును మినహాయించే/ తగ్గించే అంశంలో పీటముడి పడుతోంది. అలా చేస్తే భారత రైతులపై ప్రభావం పడుతుందన్న ఆందోళన ఉంది. ఇక జౌళి ఉత్పత్తులు, వస్త్రాలు, ఆభరణాలు, రత్నాలు, తోలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, రసాయనాలు, నూనె గింజలు, రొయ్యలు, ద్రాక్ష, అరటి వంటివాటిపై దిగుమతి సుంకాలు మినహాయించాలని/తగ్గించాలని అమెరికాను భారత్ కోరుతోంది. వీసాల మంజూరు విషయంలో అమెరికా కొత్త నిబంధనలు, మార్గదర్శకాలపై భారత్ స్పందించింది. భారతీయుల వీసా దరఖాస్తులను మెరిట్ ఆధారంగా పరిగణించాలని విదేశాంగ శాఖ అ?ధికార ప్రతినిధి జైశ్వాల్ కోరారు. భారతీయ పౌరుల చట్టబద్ధమైన హక్కులను కాపాడేందుకు కాన్సులర్ సేవలకు సంబంధించిన అన్ని విషయాల్లో అమెరికాతో భారత్ నిరంతరం టచ్‌లో ఉంటుందని పేర్కొన్నారు. ఇక నుంచి తమ దేశ వీసాకు దరఖాస్తు చేసే వారందరూ గత ఐదేళ్లలో వినియోగించిన అన్ని సోషల్ మీడియా ఖాతాల యూజర్ నేమ్‌లు లేదా హ్యాండిల్స్ వివరాలను డీఎస్-160 ఫామ్‌లో వెల్లడించాలని భారత్‌లోని అమెరికా ఎంబసీ గురువారం ఓ ప్రకటనలో స్పష్టం చేసిన విషయం తెలిసిందే. లేదంటే అప్లికేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశంతో పాటు భవిష్యత్తులో వీసా పొందేందుకు అనర్హులవుతారని హెచ్చరించింది. మరోవైపు వలసదారులకు యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎసీఐఎస్) గట్టి హెచ్చరికలు చేసింది. ఎవరైనా తమ దేశ చట్టాలను ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, వారి గ్రీన్‌కార్డులు, వీసాలను రద్దు చేస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా 'ఎక్స్'లో పోస్టు చేసింది. ఉగ్రవాదానికి మద్దతు పలకడం, ప్రోత్సహించడం వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలినవారి గ్రీన్‌కార్డులు, వీసాలను రద్దు చేస్తామని పేర్కొంది. అమెరికాలో నివసించడం షరతులతో కూడిన ప్రత్యేక సౌకర్యం మాత్రమేనని, హామీ ఇవ్వబడిన హక్కు కాదని స్పష్టం చేసింది. హింసను ప్రోత్సహించినా, ఉగ్ర కార్యకలాపాలకు మద్దతు పలికినా.. అమెరికాలో నివసించేందుకు అనర్హులవుతారని పేర్కొంది.

# తొందరపాటు చర్యలొద్దు..

● సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట

అమరావతి **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)**

పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు. ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది. కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# కర్నూలు జిల్లాలో రిలయన్స్ భారీ ప్లాంట్..

ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించినట్లు తెలుస్తోంది. ఈ పరిశ్రమను కర్నూలు సమీపంలోని ఓర్వకల్లు వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ)కు చెందిన ల్యాండ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఎకరా రూ.30 లక్షల చొప్పున మొత్తం 80 ఎకరాల భూమిని రిలయన్స్ సంస్థకు ప్రభుత్వం కేటాయించింది. అంతేకాకుండా, రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 ప్రకారం అవసరమైన ప్రోత్సాహకాలను కూడా అందజేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పరిశ్రమ ఏర్పాటు వల్ల స్థానికంగా సుమారు 1200 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. రాబోయే ఏడాది డిసెంబర్ నెలకల్లా ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించాలని రిలయన్స్ సంస్థను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా ఏపీఐఐసీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌కు పరిశ్రమలు, వాణిజ్య విభాగం కార్యదర్శి చిరంజీవి చౌదరి ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిణామం రాయలసీమ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకుసిట్ నివేదిక

ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో ఐఏఎంసీకి

## రూ.350 కోట్ల భూకేటాయింపు రద్దు

హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో గల సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని ఐఏఎంసీకి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐటీ కారిడార్‌లో ఉన్న ఈ భూమి విలువ సుమారు రూ. 350 కోట్లు ఉంటుందని అంచనా. అయితే, ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు కేటాయించడం చట్టవిరుద్ధమని న్యాయవాది కె. రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి వేర్వేరుగా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ కె. సుజనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. న్యాయవాది రఘునాథ్‌రావు వాదనలు వినిపిస్తూ, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా, నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వం ఈ కేటాయింపులు జరిపిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

మరోవైపు, ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ (ఏజీ) వాదనలు వినిపించారు. హైదరాబాద్‌లో ఐఏఎంసీ ఏర్పాటు వల్ల అంతర్జాతీయ వాణిజ్య వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. న్యాయస్థానాల వెలుపల వివాదాలు పరిష్కారమవ్వాలని కోర్టులే ప్రోత్సహిస్తున్నాయని, దీనివల్ల న్యాయవ్యవస్థపై భారం కూడా తగ్గుతుందని ఆయన తెలిపారు.

ఇరుపక్షాల వాదనలు ఈ ఏడాది జనవరిలోనే ముగియడంతో, ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది. తాజాగా శుక్రవారం తుది తీర్పును వెలువరిస్తూ, ఐఏఎంసీకి భూమిని కేటాయించడంతో పాటు, దాని ప్రస్తుత భవన నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను సైతం పూర్తిగా కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ఐఏఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం చేసిన భూ కేటాయింపులు రద్దయ్యాయి.

# ఏపీ ఎంపీల్లో ప్రశ్నించే మగాడే లేడు

## పోలవరం ఎత్తు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారు

## పీసీపీ చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు

ఏలూరు, **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)**





పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. శుక్రవారం ఏలూరులో మీడియాతో మాట్లాడుతూ.. ప్రాజెక్టు ఎత్తును 45 నుంచి 41 మీటర్లకు తగ్గిస్తుంటే టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ ఎంపీల్లో ప్రశ్నించే ఒక్క మగాడు కూడా లేరని ఘాటుగా వ్యాఖ్యానించారు. బనకచర్లపై రాష్ట్ర ప్రయోజనాలే తమ స్టాండ్ అని, అన్ని పార్టీలతో కలసి నీటి హక్కుల కోసం పోరాడతామని చెప్పారు. కాంగ్రెస్ ఒక మహాసముద్రం, పిల్ల కాలువలన్ని సముద్రంలోకి చేరాల్సిందేనని, వైసీపీకి కూడా ఇది వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత షర్మిల రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌ల సపోర్టుతోనే కేంద్రంలో మోదీ ధీమాగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇంకా బలపడకపోతే, రాహుల్ ప్రధాని కాకపోతే ఒక్క విభజన హామీ నెరవేరదన్నారు. సీతంపేటల రాజీవ్‌గాంధీ పార్కులో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహాన్ని షర్మిల ఆవిష్కరించారు.

# ఈ ఆటో మాములు ఆటో కాదు

## స్పోర్ట్స్ కార్ లెవెల్లో ఆటో రిమోడలింగ్...

## హ్యాండిల్ కి బదులుగా స్టీరింగ్ తో చక్కర్లు కొడుతున్న ఆటో...





**కర్నూలు ప్రతినిధి జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)**

సాధారణంగా ఆటోలకు హ్యాండిల్ బేస్డ్ డ్రైవింగ్ సిస్టం ఉంటుంది. సామాన్యుడి రథ చక్రమైన ఆటోను చాలామంది ఒనర్స్ అందంగా ముస్తాబుచేస్తుంటరు. ఉండే కొద్దిపాటి చిన్న వాహనమే అయినా దాన్ని అందంగా వివిధ డిజైన్ అకృతులు కల ఎక్స్ట్రా ఫిట్టింగ్ చేయిస్తూ ఆటో సీట్లను లక్సరీ గా మారుస్తూ ఉంటారు ఇంకా కొందరు అయితే ఆటోలో సినిమా థియేటర్ ను తలపించేలా సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి ప్రయాణికులను ఆకట్టుకుంటారు. ఇదంతా ఒక ఎత్తయితే కర్నూలు జిల్లాకు చెందిన ఒక సామాన్య ఆటో డ్రైవర్ మాత్రం బయట కనిపించే అటులకంటే భిన్నంగా తన ఆటోను తానే సొంతగా మోడీఫై చేసి అందరి చూపు తన ఆటో వైపు ఉండేలా తయారు చేసాడు...

కర్నూలు పట్టణంలోని స్థానిక ప్రకాష్ నగర్ లో నివాసముండే ఆటో డ్రైవర్ షాలు చిన్ననాటి నుండే తన కుటుంభం ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో చదువేమి చదవలేదు తమ కుటుంబానికి భారంకాకూడదనే ఉదేశ్యంతో ఒకవైపు తమ తండ్రికి బట్టలు ఉతకడంలో సహాయపడుతూ మరోవైపు బయట ఒక మెకానిక్ గా పని చేస్తుండే వాడు. చదువు ఏమాత్రం లేకపోయినా మోటార్ మెకానిక్ రిపేర్ చేయడంలో చదువుకున్న మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులతో సమానంగా కొత్త కొత్త ఆవిష్కర్నలు చేస్తూ అందరిని ఆశ్చర్య పరుస్తుంటాడు. ఆలా చేస్తూనే కుటుంభం పోషణ నిమ్మితం సొంతంగా ఒక ఆటోని కొనుగోలు చేసి ఆటో తోలుతు వచ్చిన డబ్బుతో కిటుంబాన్ని పోసించే వాడు.ఆలా అటుతోలుతున్న షాలు




తన ఆటోని ఇతర ఆటోలకంటే భిన్నంగా ఉండాలనే ఆలోచనతో తన ఆటోని స్పోర్ట్స్ కార్ లెవల్ లో మోడీఫై చేసాడు. కేవలం 20,000 వేల రూపాయల ఖర్చుతో ఆటోకి ఉండే హ్యాండిల్ డ్రైవింగ్ సిస్టం ను తీసి దానిప్లేసులో స్పోర్ట్స్ కార్కు ఉండే స్టీరింగ్,గేర్ రాడు, కళ్ళదగ్గరే ఎక్సులరేటర్, క్లచ్, బ్రేక్ మొతంగా అదొక కారే కానీ కారు కాదు మూడు చెక్రాల ఆటో అని అచ్చర్య పోయేలా ఆటో రూపురేకలానే మార్చేసి కర్నూలు సిటిలో చెక్కర్లు కొడుతున్నాడు. సామాన్య పాసెంజర్లు మొదలుకొని స్కూల్ కి వెళ్లి పిల్లల దగ్గర నుంచి కళాశాలకి వెళ్లి విద్యార్థులు దాక ఈ స్టీరింగ్ ఆటోలో ఎక్కేంధుకు ఎంతో ఉత్సాహపడుతున్నారు అంటే ఏ రొంజీలో ఆటో ఉంటుందో చుడండి మరి....

## బీఎస్ఎఫ్ జవాన్ భూమి విషయంలో

# అధికారుల నిర్లక్ష్యం




**కర్నూలు ప్రతినిధి జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)**

దేశ భద్రత కోసం ప్రాణాలను పనంగా పెట్టి సేవలు అందిస్తున్న బీఎస్ఎఫ్ జవాన్ షేక్ ఖలీల్ భూమి విషయంలో స్థానిక రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.కర్నూలు జిల్లా నందవరం (మండలం) నాగలదిన్నె గ్రామానికి చెందిన షేక్ ఖలీల్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో పని చేస్తున్నారు. నందవరం మండలం గురజాల గ్రామ సరిహద్దుల్లో ఆయనకు సొంతంగా 2: 00 ఎకరాల భూమి ఉంది. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయంలో చేపట్టిన జగనన్న రీ-సర్వే సమయంలో అధికారులు కేవలం 1.32 ఎకరాలు మాత్రమే చూపించారు.వాస్తవాలను పూర్తిగా నమోదు చేయాలని, మళ్లీ సర్వే చేసి న్యాయం చేయాలని ఖలీల్ ఇప్పటికే పలుమార్లు స్థానిక రెవెన్యూ అధికారులను, జిల్లా కలెక్టర్‌ను కలసి విన్నవించారు. కానీ ఇప్పటికీ స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

“దేశానికి సేవ చేస్తున్న నాకు ఇంత నిర్లక్ష్యం అయితే... సామాన్య రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందనడానికి ఇది నిదర్శనం” అని ఖలీల్ ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

రెవిన్యూ అధికారులకు తమ గోడును విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. కర్నూల్ కలెక్టరేట్లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో దాదాపు 8 సార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తమ పొలం పక్కన



ఒక రెవెన్యూ అధికారికి సంబంధించిన వారిది పొలం ఉండడంతో వారి అండదండలతోనే తమకు న్యాయం చేయడం లేదని వాపోయారు. దేశ సరిహద్దు నుంచి సెల్ఫీ వీడియో ద్వారా తన బాధను మీడియాకు వెల్లడించారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్,జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి టీజీ భరత్ తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# నేర నియంత్రణ, ప్రజలకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యంగా పని చేయాలి ...

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**

శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

ఈ సంధర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులతో మాట్లాడారు.

కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలో ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

పలు సలహాలు, సూచనలు చేశారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి గట్టిగా పని చేయాలన్నారు.పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులలో ముద్దాయిల అరెస్టు గురించి ఆరా తీశారు. ప్రాధాన్యత గల కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీలు బాగా చేయాలన్నారు. (%వీంఎు%) మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ తో రాత్రి గస్తీలలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వేలి ముద్రలను సేకరించి, వాటిని నేర రికార్డులతో సరిపోల్చి నేరగాళ్ళను పట్టుకోవాలన్నారు. నేర పరిశోధనలలో నిందితులను గుర్తించడంలో వేలి ముద్రల విశ్లేషణ యొక్క ప్రాముఖ్యత చాలా ఉందన్నారు.

సిసియస్ పోలీసులు బాగా పని చేయాలన్నారు. దొంగతనాల నివారణకు , ప్రాపర్టీల రీకవరికి కృషి చేయాలన్నారు. బేసిక్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు పాటించాల్సిన విధులు, నైతిక ప్రమాణాలు, రోల్ కాల్స్, చట్టాన్ని అమలు చేయడంలో ప్రజలకు




న్యాయం చేయాలన్నారు.డయల్ 100 బాగా పని చేయాలన్నారు.

పోక్సో కేసులలో నివేదికలు త్వరగా సిద్ధం చేయాలన్నారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాల మలుపులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అడ్డుగా ఉన్న కంప చెట్లను తొలగించాలన్నారు. రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, జిగ్ జాగ్ డ్రమ్స్ , స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.

మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటువంటి విషయాల పట్ల పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా పోలీసు అధికారులు బ్రీఫింగ్ చేయాలన్నారు.

సచివాలయ మహిళా పోలీసుల విధుల గురించి ఆరా తీశారు. విధుల పట్ల వారి సేవలను సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలనుఅందజేశారు.ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు,డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు , హేమలత ,ఏఆర్ డిఎస్పి భాస్కర్ రావు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.









## దర్గా కు భూమిపూజ చేసిన మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే

**మంత్రాలయం జూన్28(రిపబ్లిక్ న్యూస్):-**



మంత్రాలయం మండలం మాధవరం నందు ఆదోని రోడ్డు ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న గోఖర్ ఉసేని తాత దర్గా భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా దర్గా పెద్దలు ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ని ఆహ్వానించి,ప్రత్యేక ఫాతేహలు నిర్వహించి భూమిపూజ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ,దర్గా నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు/మాజీ జడ్పీటీసీ రాజశేఖర రెడ్డి,గోఖర్ ఉసేని దర్గా పీఠాధిపతి రహమతుల్లా ఖాద్రీ,షాహపూర్ పీఠాధిపతి ఫక్రుద్దీన్ ఖాద్రీ, వీరయ్య స్వామి,హనుమంత రెడ్డి,జగన్నాథ్,కురువ జయరాం తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్ ను విచారణ చేసి సస్పెండ్ చేయాలి

## డి ఇ వో,శామ్యూల్ పాల్ కి ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు ఆర్ యు ఎస్ ఫ్,ఆర్ పి ఎస్ ఫ్,

**ఎమ్మిగనూరు:-ప్రతినిధి జూన్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )**



గోనెగండ్ల మండలం లో ఉన్నటువంటి ఏపీ స్కూల్ ప్రిన్సిపాల్ సీట్ల సర్దుబాటు విషయంలో అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్ సస్పెండ్ చేయాలని ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ డీఈఓ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది డీఈఓ సానుకూలంగా స్పందించి విచారణ జరిపించి విద్యార్థులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ గోనెగండ్ల మండలం ఏపీ మోడల్ స్కూల్ లో సీట్ల విషయంలో ప్రిన్సిపల్ అవకతవకలు చేయడం జరిగింది మెరిట్ ఉన్న విద్యార్థులకు కాకుండా మెరిట్ లేనటువంటి విద్యార్థులకు సీట్లు ఎలా ఇస్తారని మెరిట్ ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఈ పిల్లలకు సీటు వచ్చింది అని వారు చెప్పడం జరిగింది టిసి తీసుకుని రమ్మని తల్లిదండ్రులు కొన్ని రోజుల తర్వాత వేరే పాఠశాలలో చదువుతున్నటువంటి ఆ విద్యార్థుల టీసీ తీసుకొని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేడం దగ్గరికి రాగా ఆమె సీట్లు అయిపోయినాయి అని మీ సీట్లు వేరే విద్యార్థులకు ఇచ్చేసామని వారు అనడం దారుణమని మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి నేను చేసిందే న్యాయం చేసిందే చట్టం అని ఆమె తాను ఇష్టానుసారంగా చెప్పుకొని రావడం జరిగిందని హాస్టల్ విషయాల్లో అయితే తమకు అనుకూలమైనటువంటి విద్యార్థులకు ఇస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను గంగలో కలపడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున మీరు ఆమెపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని హెచ్చరించారు .లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.

## పాములపాడు మండల విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ విధివిధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలలోకి తీసుకొని పోవాలి:-ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**పాములపాడు జూన్ 27 రిపబ్లిక్ న్యూస్:-**



మండల కేంద్రమైన పాములపాడులో బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ లతో ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని, పార్టీ కార్యక్రమాలు, విధి,విధానాల నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య మాట్లాడుతూ జులై-2వ తేదీ నుండి ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని, మనం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని తెలియజేశారు. ఎన్నికల ముందు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మాదిరిగా సూపర్ సిక్స్ పథకాలను అన్ని అమలు చేస్తూ పోతున్నామని అన్నారు. మన రాష్ట్రం తెలుగుదేశం పార్టీ ద్వారానే అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాములపాడు మండల ఎలక్షన్ అబ్జర్వర్ షాబుద్దీన్, మండల కన్వీనర్-జి. రవీంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు వేంపెంట డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు యూత్ బి. వినయ్, గాండ్ల.సుబ్బారావు, మొగిలి శ్రీను, సుభాష్, వేంపెంట కంభం.మోహన్ గౌడ్, ఆదిరెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, ఎర్రగూడురు.హరినాథ్ రెడ్డి, శివ శంకర్ స్వామి, నాగార్జున రెడ్డి, లింగేశ్వర్ గౌడ్, పాములపాడు సి.గోవిందు, ఎం.రాజశేఖర్, మద్దూరు తిమ్మారెడ్డి, భానుముక్కల బండ్లమూరి. వెంకటేశ్వరరావు, బానకచర్ల బండ్లమూరి.చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి, ఇస్కాల లింగస్వామి, నాగలక్ష్మి రెడ్డి, రుద్రవరం కరీం బాషా, చిన్న ఆంజనేయులు, తుమ్మలూరు సర్పంచ్ వి.ప్రసాద్ రావు, రుద్రవరం సర్పంచ్ వి.రామస్వామి, జూటూరు పూసల.కృష్ణ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పాణ్యం మండలం కేంద్రం పెద్ద కాలువ సమీపంలో

# ఘోర రోడ్డు ప్రమాదం

### - మృతి చెందిన మహిళ





**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**



పాణ్యం మండల కేంద్రంలో పెద్ద కాలువ వద్ద జాతీయ రహదారిపై ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామానికి చెందిన మహిళ బైకుపై నంద్యాలలో డిఎస్సి ఎగ్జామ్ రాసి నంద్యాల నుంచి కాల్వబుగ్గ వారి సుగ్ గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో మహిళా బైకుపై ప్రయాణిస్తున్న గా తను ధరించిన బుర్రక వెనక టైర్లు పడి క్రింద పడడం తో వెనక వస్తున్న లారీ ట్యాంకర్ ఆమెపై దూసుకుపోయి అక్కడికి అక్కడే మహిళవృతి చెందడం జరిగింది. ఈ విషయంపై పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగినది

# శాప్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన బొమ్మినేని శివ

### తుమ్మల కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకారం చేయించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి




**అనంతపురం స్పోర్ట్స్ జూన్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారంఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏఏపి) బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. అనంతపురం నగర తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ శుక్రవారం శాప్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. శాప్ చైర్మన్ రవి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ కేశినేని చిన్ని, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడుల సమక్షంలో సహచర డైరెక్టర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలను చేపట్టారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లకు బొమ్మినేని శివ కృతజ్ఞతలు తెలియజేశారు.

# గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు

### అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం, శింగనమల జూన్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )**



నార్పల మండలంలో గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు. ఈనెల 27 వ తేదీ నుండీ ప్రారంభమై జులై నెల 07 వ తేదీ వరకు కుళ్లాయస్వామి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా, పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ గూగూడు గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా చిన్న సరిగెత్తి, పెద్ద సరిగెత్తి, జలధి కార్యక్రమాలకు భక్తులు భారీ ఎత్తున గూగూడుకు తరలి వచ్చే అవకాశమున్నందున అందుకు తగ్గట్టుగానే భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముందుగా శ్రీ కుళ్లాయస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వార్ల దేవాలయాలను డీఎస్పీ, సి.ఐ లతో కలసి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయాల పరిసరాలను, అగ్నిగుండం, పికెట్లు, బందోబస్తు పాయింట్లు, గ్రామంలోని రహదారులు, పార్కింగు స్థలాలను పరిశీలించారు. బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమన్నారు. స్థానిక పోలీసులతో పాటు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండీ ఏ.ఆర్ , స్పెషల్ పార్టీ సిబ్బందిని ఇక్కడి విధుల్లో ఉంచుతామన్నారు. గూగూడులో 20 సిసిటీవీలు పని చేస్తున్నాయి. వీటిని అనుసంధానిస్తూ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు చేయడం , అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా భక్తులకు అసౌకర్యం కల్గకుండా ప్రత్యేక బృందాలు రంగంలో ఉంటాయన్నారు. మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా 24/7 విధుల్లో ఉండేలా మహిళా సిబ్బందిని కేటాయించామన్నారు. పిక్ ప్యాకెటింగ్ , దొంగతనాలు, తదితర నేరాలు జరుగకుండా క్రైం పార్టీలను రంగంలోకి దింపుతామన్నారు. గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఈ బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బంధీ చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఆలయ ఈఓ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ ..

# క్యాంపెయిన్ ప్రారంభం

### లాంఛనంగా ప్రారంభించిన వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి,






**అనంతపురం,శింగనమల జూన్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )** నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రంలో ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయిలో 'చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' క్యాంపెయిన్‌ను లాంఛనంగా ప్రారంభించిన వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్టీ పరిశీలకులు నరేష్‌రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల సమన్వయకర్తలు, నాయకులు.
అంతకుముందు వైసీపీ శింగనమల నియోజకవర్గ కార్యాలయాన్ని మాజీ మంత్రి, వైసీపీ సమన్వయకర్త సాకే శైలజానాథ్‌తో కలిసి నాయకులు ప్రారంభించారు.

### చంద్రబాబు మోసాలను గుర్తుచేసేందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం

**వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**

వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన మంచి చాలా ఉంది. చెబుతూపోతే రోజంతా సరిపోతుందనీ ఇదే సమయంలో చంద్రబాబు దుర్మార్గాలను చెబుతూ పోతే వారం రోజులు పడుతుందనీ వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. చంద్రబాబు మోసాలు, దుర్మార్గాలను గిన్నీస్ బుక్ లోకి ఎక్కించవచ్చునీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిత్వ హననం చేసేందుకు టీడీపీ కుట్రలు చేస్తోందన్నారు.వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలందరినీ జైల్లో పెట్టడమే చంద్రబాబు సర్కార్ లక్ష్యమనీ దీంతో ఏడాది లోనే టీడీపీ కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చిందన్నారు.మన దేశంలో రీకాల్ సిస్టం లేదు.. లేకపోతే చంద్రబాబు సర్కార్ కు పదవీ గండం ఉండేదన్నారు.సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు .. ఇప్పుడు సంపద ఎలా సృష్టించాలో చెవిలో చెప్పమంటున్నారనీ ఎద్దేవా చేశారు.హామీలపై ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గనన్నారు. గడికోట శ్రీకాంత్ రెడ్డి పై ఎస్సీఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం దారుణమన్నారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి భద్రత తొలగించారు పేరుకే జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత.. ఆచరణలో అమలు చేయడం లేదన్నారు.సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై కేసు నమోదు దుర్మార్గానికి పరాకాష్ట. వైఎస్సార్ సీపీ నేతలపై దాడులు చేసి.. బాధితులపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారన్నారు.వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తానన్నారు.రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని. చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని.హామీలను త్రికరణ శుద్ధి తో అమలు చేస్తామని చెప్పి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాట తప్పారన్నారు ఇంటింటికీ వచ్చే మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలను నిలదీయాలన్నారు.

### ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి**

టీడీపీ కూటమి పై రోజు రోజుకూ ప్రజా వ్యతిరేకత పెరుగుతోందనీ టీడీపీ ఓటమి ఖాయమని చాలా సర్వేలు వెల్లడిస్తున్నాయనీ రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి తెలిపారు.చంద్రబాబు, లోకేష్ ప్రతి రోజూ జగన్ జపం చేస్తున్నారన్నారు. అనంతరం చంద్రబాబు ప్రభుత్వం లో రైతులకు గిట్టుబాటు ధరలు దక్కటం లేదు. రైతులను గాలికొదిలేసి... మద్యం వ్యాపారులకు మాత్రమే చంద్రబాబు గిట్టుబాటు ధరలు కల్పించారన్నారు.టీడీపీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులన్నీ అమరావతి లో ఖర్చు చేస్తున్నారు. మిగిలిన జిల్లాల అభివృద్ధిపై చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.

### చంద్రబాబు మోసాలను ప్రజల్లో కి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది

**అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి**

ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అనేక హామీలు ఇచ్చారన్నరు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదనీ చంద్రబాబు కు తెలిసిన ఏకైక విద్య వెన్నుపోటు అన్నారు. అప్పుడు ఎన్టీఆర్ కు ... ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనుడు చంద్రబాబు నాయుడు అన్నారు.
ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే నని నవరత్నాలను పకడ్బందీగా అమలు చేసి వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారన్నారు.వైఎస్సార్ సీపీ పోరాట ఫలితంగా తల్లికి వందనం పథకం అమలవుతోందన్నారు .వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తోందన్నారు.

# మెరుగైన ఫలితాలు సాధించాల్సిందే

### ఎఫ్.ఆర్.ఎస్ లో వెనుకబడితే చర్యలు తప్పవని హెచ్చరిక

**లక్ష్య సాధనలో వెనుకబడితే కలెక్టర్, డైరెక్టర్ కు నివేదిక పంపుతామని స్పష్టీకరణ -ఐసీడీఎస్ పీడీ నాగమణి**

**అనంతపురం జూన్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )**

అంగన్వాడీ లబ్ధిదారులకు మెరుగైన సేవలందించే విషయంలో అలసత్వం, నిర్లక్ష్యం పనికి రాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సదుద్దేశంతో ప్రవేశ పెట్టి అమలు చేసే పథకం విజయవంతం కావాలంటే ఎవరి స్థాయిలో వారు అంకితభావంతో పని చేయాల్సిందే. లేదు.. మేమింతే అంటూ గిరి గీసుకు కూర్చుంటే పురోగతిలో వెనుకబడి పోతాం. దాని ప్రభావం ఒక్క ప్రాజెక్ట్ పైనే కాదు..మొత్తం జిల్లాపై పడుతుంది. దీన్ని సహించేది లేదు. ఇప్పటికైనా మారండి. కేటాయించిన పనిపై శ్రద్ధ పెట్టండి. లక్ష్య సాధనలో ముందు వరుసలో ఉండాలని ఐసీడీఎస్ పీడీ నాగమణి స్పష్టం చేశారు. అంగన్వాడీల్లో ముఖ హాజరు(ఎఫ్.ఆర్.ఎస్)లో జిల్లా వెనుకబడి ఉండడంపై పీడీ అసహనం వ్యక్తం చేసారు. ఇదే అంశంపై



అనంతపురంలోని ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ఐసీడీఎస్ సూపర్ వైజర్లు హాజరయ్యారు. నోడల్ ఆఫీసర్ వనజాక్షి, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్(ఈఓ) ఖాజీ రఫీమున్నీసా పాల్గొన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ నమోదులో జిల్లా వెనుకబడి ఉండడానికి గల కారణాలు ప్రాజెక్టుల వారీగా పీడీ నాగమణి ఆరా తీశారు. ప్రాజెక్ట్ స్థాయిలో బ్లాక్ కో ఆర్డినేటర్ల, జిల్లా స్థాయిలో పోషన్ అభియాన్ ఉద్యోగులు తమకు ఏమాత్రం సహకరించడం లేదని సూపర్ వైజర్లు మూకుమ్మడిగా ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన మొబైళ్లు మొరాయించినా.. యాప్ లు పని చేయకపోయినా.. పట్టించుకోవడం లేదన్నారు. ఈ అంశంపై పీడీ నాగమణి సీరియస్ అయ్యారు. పరస్పర సహకారం, సమన్వయంతో పని చేసి ఎఫ్.ఆర్.ఎస్ నమోదు ప్రక్రియలో జిల్లా మొదటి స్థానంలో వచ్చేలా ప్రతి ఒక్కరూ తమ పరిధిలో పని చేయాల్సిందేనని స్పష్టం చేసారు. లేదంటే కలెక్టర్, డైరెక్టర్ కు నివేదిక పంపి చర్యలకు సిఫార్సు చేస్తానని పీడీ స్పష్టం చేశారు. కలెక్టర్ వినోద్ కుమార్ అంకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి కష్టపడి పని చేసి, జిల్లాను పురోగతిలో ముందు వరుసలో ఉండేలా చొరవ చూపాలని సూచించారు.

## బాలసదనం, శిశు గృహాలో పిల్లలకు హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు

### జిల్లా వైద్యాధికారి ఈ. బి దేవి




**అనంతపురం హెల్త్ జూన్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )**మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా శుక్రవారం రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం (ఆర్బిఎస్ కే) లో భాగంగా జిల్లా త్వరిత చికిత్స కేంద్రం (డిఐఐసి) ప్రత్యేక వైద్య బృందంచే బాలల సదనం, శిశు గృహంలో పిల్లల ఆరోగ్య పరీక్షలకు మెడికల్ క్యాంపు నిర్వహించారు.జిల్లా వైద్య శాఖ డి యం హెచ్ ఓ, జిల్లా ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ జి నారాయణస్వామి ఆధ్వర్యంలో బాల సదనం ,శిశు గృహాల్లో ఉన్న అనాధ బాల బాలికలకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు..చైల్డ్ కేర్ సంస్థలు , ప్రత్యేక దత్తత శిబిరాలో చికిత్స కోసం పిల్లలకు డి ఈ ఐ సి వారిచే స్క్రీనింగ్ పరీక్షల క్యాంపు నిర్వహించడమైనదన్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 23 మంది పిల్లలు స్క్రీనింగ్ లో పాల్గొనగా 18 మంది పిల్లలకు 4డి సమస్యల ఉన్నట్లు గుర్తించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జగదీష్నాయక్, ఆర్బిఎస్కె మేనేజర్ రజిత, డెంటిస్ట్ ముత్యాలమ్మ, చైల్డ్ మనస్తత్వవేత్త సిరిగిరి సుందరరావు, ఆడియాలజిస్ట్ పి గీత, ఆప్టోమెట్రిస్ట్ పి జ్ఞాన ప్రసన్న, ఇతర సిబ్బంది , బాలసదనం సూపరింటెండెంట్ బి. పద్మ రాధిక, శిశు గృహ మేనేజర్ దీప్తి, తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ తొలి అడుగు సమీక్ష సమావేశంలో పాల్గొన్న టిడిపి అభిమానులు ఓర్వకల్లు సి ,ఏ, సైఫ్, సిరాజు, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు

**- ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**

## ఫోటో వీడియో గ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ పోటీలో ఏ ఎన్ ఆర్ జట్టు ఘన విజయం



**అనంతపురం స్పోర్ట్స్, జూన్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ క్రీడా మైదానంలో సోమవారం నుండి శుక్రవారం వరకు జరిగిన ఫోటో వీడియో గ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా సందడి చేశారు. ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ఐదు రోజులు జరిగిన క్రీడలలో జూనియర్ సీనియర్ అని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పాల్గొన్నారు.ఎప్పుడు ఈవెంట్లలో బిజీగా ఉండే ఫోటో వీడియో గ్రాఫర్స్ కి క్రీడలను ప్రోత్సహించాలనే నిర్ణయంతో అనంతపురం డాగురె ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రోత్సహించామని నాగ మోహన్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటో వీడియో గ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 23-06-2025 నుంచి 27-06-2025 వరకు ఐదు రోజులు అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగాయి.ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 17 జట్లు ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి. అందులో డిజె జట్టు, ఏ ఎన్ ఆర్ జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. 16 ఓవర్ల ఫైనల్ మ్యాచ్ లో డిజె జట్టుతో ఏ ఎన్ ఆర్ జట్టు తలపడగా ఏ ఎన్ ఆర్ జట్టు డిజె జట్టుపై 108 పరుగులకి ఆలౌట్ అయింది. తరువాత బ్యాటింగ్ కి దిగిన డిజె జట్టు కేవలం 63 పరుగులకే ఆలౌట్ అయింది. ఫైనల్ క్రికెట్ టోర్నమెంట్ లో డీజే జట్టుపై ఏఎన్ఆర్ జట్టు 45 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఏఎన్ఆర్ విన్నర్ జట్టుకు యాబై వేల నగదు, కప్ ను డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి అందజేశారు. రన్నర్ జట్టుకు ముప్పై వేల నగదు, కప్ ను ఫోటో స్టూడియో కరుణాకర్ అందజేశారు.అనంతరం క్రికెట్ టోర్నమెంట్ కి అందరి సహాయ సహకారాలతో అసోసియేషన్ తరపున భోజనాలు ఏర్పాటు చేసామని అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగ మోహన్ రెడ్డి తెలిపారు.

## డా.రాధేయ " కవిత్వం మానవీయం " ఆవిష్కరణ సభ

**అనంతపురం కల్చరల్ జూన్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )**

నగరంలోని ఆర్ట్స్ కళాశాల కామర్స్ సెమినార్ హాలులో ప్రముఖ కవి,ఉమ్మడిశెట్టి అవార్డు వ్యవస్థాపకులుడా రాధేయ కవిత్వం మానవీయం ఆవిష్కరణసభ ఆదివారం ( 29.06.2025 ) ఉదయం 10 గంటలకుఆంధ్రభారతి,ఉమ్మడిశెట్టి లిటరరీ ట్రస్ట్ ఉమ్మడి ఆధ్వర్యంలో జరుగుతుందని లిటరరీ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉమ్మడిశెట్టి డా.రాధేయ తెలియజేశారు. ప్రముఖ కవి ,విజయవాడ ఆడిషనల్ ఎస్పీ లోసారి సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ' మానవీయం ' ను ఆవిష్కరిస్తారు. కవి,విమర్శకులు తూముచర్ల రాజారాం అధ్యక్షత వహిస్తారు.తెలుగు అధ్యాపకులు డా. అంకె శ్రీనివాస్ కావ్య సమీక్ష చేస్తారు. విశిష్ట అతిథులుగా రచయిత్రులు, డా.ప్రగతి,డా. హేమమాలిని పాల్గొనే ఈ సభకు సమన్వయ కర్తగా కవి చంద్ర శేఖర శాస్త్రి వ్యవహరిస్తారు . ఇందులో సాహితీ మిత్రులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు టి.వి. రెడ్డి కోరారు



## మెప్మా అర్బన్ స్టాల్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ గాంధీ సెంటర్ నందు మెప్మా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్లను కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి.

## శ్రీరాంపురం.. ఎంపీయుపి స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులు రామకృష్ణ. స్కూల్ చైర్మన్. మనుముల ఏసుబాబు నాగలక్ష్మి చేతుల మీదగా సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు పంపిణి.





**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 27,( రిపబ్లిక్ న్యూస్ న్యూస్)** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం శ్రీరాంపురం ఎంపీయుపి స్కూల్లో ఈరోజు ప్రధానోపాధ్యాయు. అలాగే స్కూల్ చైర్మన్ మనుమల యేసు బాగు చేతుల మీదగా సర్వేపల్లి రాధాకృష్ణన్. చిట్ల పంపిణీలో భాగంగా. స్కూల్ బ్యాగులు షూస్ స్కూల్ యూనిఫామ్స్.బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి విద్యార్థినీలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్కూలు దీటుగా నాణ్యమైన విద్యను అందించడంలో గవర్నమెంట్ ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు

## కోర్ట్ విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**నందిగామ ప్రతినిధి, జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వరద బోయిన విజయకుమార్ ఆధ్వర్యంలో మచిలీపట్నం న్యాయవాది బి శ్యామ్ కుమార్ పై మచిలీపట్నం డి.ఎస్.పి దాడి చేసి, అవమాన పరిచినందుకు నిరసనగా న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగిన న్యాయవాదులపై పోలీసు అధికారులు ఇటువంటి దాడులు చేయటం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. రాను రాను న్యాయవాదులపై ఇటువంటి దాడులు ఎక్కువైపోయాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అడ్వకేట్ ప్రొటెక్ట్ యాక్ట్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరినారు. న్యాయవాది బి శ్యాం కుమార్ పై దాడి చేసిన పోలీసు అధికారిపై ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, జాయింట్ సెక్రెటరీ ఉప్పులూరి డేవిడ్ రాజ్, బార్ ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, బార్ కౌన్సిల్ సభ్యులు వేల్పుల కిషోర్, తాడేపల్లి కాంతారావు, సీనియర్ న్యాయవాదులు యర్రం రెడ్డి బాబురావు, కన్నెగంటి జీవరత్నం, బొందలపాటి రామకృష్ణ, షేక్ సైదా, సంగమేశ్వర శర్మ, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొమ్మినేని మౌళేశ్వరరావు, పెనుగొండ రామచంద్రారెడ్డి, పెసరవెల్లి సురేష్, బొబ్బిళ్ళపాటీ భాస్కరరావు, ఎక్కిరాల హనుమంతరావు, కృష్ణ ప్రసాద్, చిరుమామిళ్ల కిరణ్, శెట్టి వెంకటేశ్వరరావు, బొలుసుపాటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ను బలోపేతం చేయడం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ సత్యనారాయణ పురం బ్రహ్మయ్య పంతులు వీధిలోని బ్రాహ్మణ సంఘటన కేంద్ర కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గార్లపాటి విజయకుమార్ నేతృత్వంలో ముఖ్య అతిథిగా డి ఏ సి చైర్మన్ జీ వి హనుమంతరావు, జాతీయ అధ్యక్షురాలు కె కృష్ణకుమారి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ ఆర్ కె మూర్తి హాజరయ్యి ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన యొక్క బలోపేతం కొరకు తీసుకోవలసిన చర్యలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో వారణాసి దుర్గా సారథి, అందుకూరి శ్రీమన్నారాయణ, మోపత్తి సుబ్రహ్మణ్యం, ప్రకాష్ నందిరాజు, ఆర్ విజయలక్ష్మి, పి.వి ఫణి కుమార్, టి శివ, నందిరాజు కల్పన, కాశీనాధుని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## టూరిజం శాఖతో సుమారు 5000 స్వయం సహాయ గ్రూప్ సభ్యులకు జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు MEPMA లక్ష్యంగా పెట్టుకుంది.




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో నిర్వహించిన "జీఎఫ్ఎస్టీ టూరిజం కాన్క్లేవ్"లో పాల్గొన్నారు. మిషన్ డైరెక్టర్, ఎంఈపీఎమ్ఏ ఎన్. తేజ్ భరత్, ఐ.ఏ.ఎస్ గారు 2025 జూన్ 27న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.్న ముఖ్యమంత్రి ఏపీ టూరిజం అథారిటీ సీఈఓ సమక్షంలో, ఏపీ టూరిజం అథారిటీ సీఈఓ ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఇందులో రెండు సంస్థలు పరస్పర అంగీకారంతో లక్ష్యాలను సాధించడానికి వ్యూహాత్మక భాగస్వాములుగా కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. టూరిజం శాఖతో కలసి వచ్చే నాలుగేళ్లలో సుమారు 5000 స్వయం సహాయ గ్రూప్‌సభ్యులకు జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు %వీజూపీూ% లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో హెూమ్ స్టేస్, హెూటళ్లు, షాపింగ్ అవుట్‌లెట్లు, గైడ్స్, శానిటేషన్ పార్కింగ్ ఒప్పందాల రూపంలో అవకాశాలు కల్పించనున్నారు.

# రక్తదానం చేయడం ఒక గొప్ప సేవ.

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలో గల %జశీష్ణుఅవఎ% ఫార్మా కంపెనీలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపులో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.
రక్తదానం చేయడం ఒక గొప్ప సేవ. మన రక్తంతో ఎవరో ఒకరి ప్రాణాలు నిలబడతాయి. ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి. యువత ఈ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి. ఆరోగ్యవంతులైన ప్రతి వ్యక్తి ఏడాదిలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయడం అవసరం. రక్తదానం చేయడం వల్ల శరీరానికి కూడా లాభాలే ఉన్నాయి. మనం ఇవ్వగలిగే గొప్ప బహుమతి ం మన రక్తం.తల సేమియా వ్యాధి వారికి వారానికి ఒకసారి రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. అటువంటి అప్పుడు బ్లడ్ చాలా అవసరం ప్రమాదాలు సర్జరీలు కావచ్చు బ్లడ్ చాలా అవసరం పడుతుందన్నారు. బ్లడ్ ఇవ్వడం వలన ఎటువంటి ఇబ్బంది ఉండదు, దీనిమీద అవగాహన లేక, అవకాశం లేక చాలామంది ముందుకు రాలేకపోతున్నారు అన్నారు.
తాను కాలేజీలో చదువుకునే రోజుల్లో నుంచి 2016 వ సంవత్సరం వరకు 50 సార్లు పైగా రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. అంతేకాక తమ 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి సతీమణి శ్రీరాం శ్రీదేవి (అమ్మాజీ) తో కలిసి హైదరాబాదులోని రెడ్ క్రాస్ సంస్థ వారి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
%జశీష్ణుఅవఎ. ఉఎష్ట్రవఎ% గా ఉన్నప్పుడు జగ్గయ్యపేట పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ లో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. జగ్గయ్యపేట తరువాత డయాలసిస్ సెంటర్ విజయవాడలోనే ఉందన్నారు. గతంలో ఉన్న మేనేజ్మెంట్ వారు ఆ విధంగా సహకరించారు. కోహన్స్ వారు కూడా సహకరించి జగ్గయ్యపేటలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సభ్యులకు, Cohance ప్రతినిధులకు, ఉత్సాహంగా పాల్గొన్న దాతలకు అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సంస్థకు చెందిన రవికుమార్, Cohance ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, మురళీధర్, సురేష్ మరియు కర్లపాటి శ్రీనివాసరావు, మల్లెల కొండయ్య, రాటకొండ శేషగిరి, పాతలోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరి అందాలు పచ్చని చెట్లు










**శాంతిపురం ( రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)** శాంతిపురం మండలం మొరసనపల్లి గ్రామపంచాయతీ నందు వివిధ వ్యక్తుల దాతల సహాయంతో రోడ్డు కిరు వైపుల అవెన్యూ ప్లాంటేషన్ నాటడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగుదేశం పార్టీ మండల నాయకులు శ్రీ విశ్వనాథ నాయుడు గారు విచ్చేశారు వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం నందు ఇదేవిధంగా రోడ్డుకి ఇరువైపులా చెట్లు నాటినట్లయితే మనకు స్వచ్ఛమైన గాలి దొరుకుతుంది అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండవచ్చునని మంచి వాతావరణం నెలకొల్పుతోందని ఆ చెట్ల వల్ల అనేక పక్షులు జీవరాసులు జీవిస్తాయని పూర్తిగా మన ఊరు ఆహ్లాదకరంగా మారుతుంది అదేవిధంగా సంతోషంగా ప్రతి ఒక్కరు ఉండవచ్చునని తెలియజేశారు చెట్లు లు విరాళంగా అందించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు . ముఖ్య అతిథులుగా ఉదయ్ కుమార్ గారు చంద్ర. రమేష్ .బాలకృష్ణ .గోపాల్. మహిళా నాయకురాలు సుగుణమ్మ. వారి కమిటీ సభ్యులునాయకులు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు వివిధ ప్రముఖ నాయకులుహాజరవడం అదేవిధంగా పెద్ద ఎత్తున గ్రామస్తులు పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగినది.

# యోగాతో సంతాన సాఫల్య యోగం..!

- యోగాకు సంతాన లేమి సమస్యలకు చెక్ పెట్టే అద్భుత శక్తి
- యోగాను జీవన విధానంలో భాగము చేసుకునేలా ప్రోత్సహించాలి.
- సరోగసీ చట్టం కింద కొత్తగా రెండు దరఖాస్తులకు ఆమోదం
- పీసీ-పీఎన్‌డీటీ చట్టాన్నిఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లు వంటివాటివల్ల చాలా జంటలు సంతాన లేమి సమస్యలను ఎదుర్కొంటున్నాయని. ఈ నేపథ్యంలో సంతాన సాఫల్య సామర్థ్యాన్ని మెరుగుపరిచే అద్భుత శక్తి యోగాకు ఉందని, ఈ విషయంపై అవగాహన కల్పించాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం–1994, జిల్లా సహాయక పునరుత్పత్తి సాంకేతికత, అద్దె గర్భం చట్టం అథారిటీ కమిటీల సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు, సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్ హాజరైన సమావేశంలో కమిటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఒత్తిడితో పాటు హార్మోన్ల అసమతుల్యత వంటి పరిస్థితులు సంతాన లేమి సమస్యలకు కారణమవుతున్నాయని. ఈ నేపథ్యంలో క్రమశిక్షణాయుత యోగాచరణ సంతాన సామర్థ్యాన్ని పెంచుతుందని. వైద్యుల చికిత్సకు నిపుణులు సూచించిన ప్రత్యేక యోగా వ్యాయామం తోడైతే మంచి ఫలితాలు ఉంటాయని, జీవన విధానంలో యోగాను భాగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

**ప్రత్యేక బృందాలతో స్కానింగ్ కేంద్రాల్లో విస్తృత తనిఖీలు:** జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఫిర్యాదులు వస్తే వాటిని త్వరితగతిన విచారించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని.. చట్టంలోని నిబంధనలపై అవగాహన పెంపొందించేలా ఆసుపత్రుల్లో పోస్టర్లు, బోర్డులు తప్పనిసరిగా ప్రదర్శించేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న 306 అల్ట్రా సౌండ్ స్కాన్ కేంద్రాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేసి నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. జిల్లాలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రస్తుతమున్న స్కానింగ్ కేంద్రాలకు అదనంగా కొత్త రిజిస్ట్రేషన్లకు సంబంధించిన రెండు దరఖాస్తులను, రిజిస్టర్డ్ సర్టిఫికేట్లలో మార్పులకు సంబంధించి 11 దరఖాస్తులను కమిటీ పరిశీలించి, చర్చించి, ఆమోదం తెలిపింది. అదేవిధంగా ఏఆర్‌టీ లెవెల్–1 కేటగిరీకి సంబంధించిన మూడు దరఖాస్తులు, సరోగసీ ప్రొసీజర్‌కు సంబంధించి రెండు దరఖాస్తులకు కమిటీ ఆమోదం తెలిపింది. పీసీ – పీఎన్‌డీటీ చట్టం వివరాలను సరైన విధంగా ప్రదర్శించకపోవడం, నివేదికలను సరిగా పంపకపోవడం వంటి కారణాలతో రెండు ఆసుపత్రులకు రూ. 25 వేల చొప్పున జరిమానా విధింపునకు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రేష్మీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పి.నవీన్, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా. పద్మజ, లీగల్ కన్సల్టెంట్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి నాటికి టిడ్కో ఇళ్ల అప్పగింత

### మంత్రి నారాయణ వెల్లడి



ఒంగోలు,అమరావతి **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** టిడ్కో ఇళ్లపై లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణశుభవార్త చెప్పారు.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. మాట్లాడుతూ.. లబ్దిదారులకు దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వచ్చినా.. ఉన్నా.. ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. మున్సిపాలిటీలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కాగా, ఇప్పటికే టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను అప్పగించే పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని ఇప్పటికే బ్యాంకర్లను మంత్రి నారాయణ కోరిన విషయం విదితమే.. బుధవారం ఏడీసీఎల్ భవనంలో బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. పీఎంఏవై పథకం విజయవంతానికి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇక, దీపావళి నాటికి ఇళ్లను పూర్తి చేయడానికి పెండింగ్ నిధులను విడుదల చేయాలని, కొత్త రుణాలను అందించడంలోనూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే..

## గుడిపల్లి లో నీళ్లు కోసం గ్రామస్తుల నిరసన దాహం తీర్చండి ప్రభువు లు అంటూ నిరసన




**కుప్పం ,,(రిపబ్లిక్ న్యూస్) జూన్ 27** గుడిపల్లి మండలంనీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న ఏ అధికారి ఏ నాయకులు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు గ్రామంలో మంచినీటి కోసం వ్యవసాయ పొలాల్లో వద్దకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొన్నది అధికారు స్పందించి మా సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు ఎంపీడీవో గారికి వినతి పత్రం అందించడం జరిగినది

# జీవితం విలువైనది మరియు చిన్నది దాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

## - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు

**మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన 5%ఖ =బఅ% విజయవంతం.**

**మాదక ద్రవ్యాలు జీవితాన్ని, భవిష్యత్తు ను నాశనం చేస్తాయి**

**ప్రతీ రోజు ఒక గంట వ్యాయామం, మంచి సన్మార్గంలో పయనించేల చేస్తుంది**

**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించిన 5%ఖ% రన్**

**విజేతలకు 15 మందికి సైకిల్లు, పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సర్టిఫికెట్స్ అందజేత**

**ఉత్సాహంగా పాల్గొన్న ఎంఎల్ఎ లు ,జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఎఫ్ఒ**

**పట్టణం లోని ప్రధాన కూడళ్ల గుండా కొనసాగిన పరుగు**

**యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అధికారుల పిలుపు**






**ఆదిలాబాద్ జిల్లా జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్):-** ఆదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నేతృత్వంలో ఈరోజు ఉదయం 7 గంటలకు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా 4000 యువత విద్యార్థులతో భారీ ఎత్తున 5%ఖ =బఅ% నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలంగాణ పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు పాల్గొని 5%ఖ =ఖచీ% ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎం ఎల్ ఎ లు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్ జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి మాట్లాడుతూ జీవితం విలువైనది చిన్నది దానిని నలుగురికి ఉపయోగ పడేలా జీవించాలి అని తెలిపారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం వల్ల కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు అభివృద్ధి చెందేలా ఎదగ వచ్చని తెలియజేశారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. మొదటగా నో డ్రగ్స్ అనే నినాదంతో ఏర్పాటు చేసిన బోర్డుపై సంతకం చేసి తన వంతు పాత్ర పోషించడం జరుగుతుందని తెలిపారు. 5%ఖ% రన్ ను మంత్రిగారు ప్రజా ప్రతినిధులు మరియు ఉన్న జిల్లా అధికారులతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. తదుపరి స్వయంగా 5%ఖ% రన్ ను పూర్తి చేసి విజేతలుగా నిలిచిన మొదటి 15 మంది విద్యార్థులకు సైకిలను బహుమతులుగా అందజేశారు. పట్టణంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద మొదలైన ఈ పరుగు కలెక్టర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌక్, వినాయక చౌక్ ,నేతాజీ చౌక్, మీదుగా అంబేద్కర్ చౌక్ వద్ద ప్రత్యేకంగా కేటాయించిన టోకెన్లు గ్రహించి తిరిగి ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ముగిసింది. విజేతలుగా నిలిచిన పదిమంది పురుషులకు, ఐదుగురు మహిళలకు అతిథులు అందరూ కలిసి సైకిల్ బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లను సైతం అందజేశారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదిగ ద్రవ్యాలు జీవితాన్ని కుటుంబాన్ని నాశనం చేస్తాయని వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని తెలియజేశారు. జిల్లాలో గంజాయిని నిర్మూలించేందుకు జిల్లా పోలీసు వ్యవస్థ ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. గంజాయి సేవించడం పండించడం చట్ట వ్యతిరేకం ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి చేకూరాలని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రత్యేకంగా డి అడిక్షన్ సెంటర్ల ద్వారా బాగు చేయవచ్చని తెలిపారు. రిమ్స్ నందు మరియు డవ్ సెంటర్ వద్ద మత్తు పదార్థాలకు బానిసైన వారి కి ప్రత్యేక వైద్యం అందజేయబడుతుందని తెలిపారు. ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, శిక్షణ కలెక్టర్, ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ పోలీసులు పట్టణ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి

**బీసీ రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది -ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో టిఆర్ఎస్ బిజెపి ఫెయిల్**

**-జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్**



**తాండూరు 27జూన్ (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు ఆమోదింప చేయడం అర్హనీయమే కానీ ఈ బిల్లు కేంద్రం ప్రభుత్వం ఆమోదింప చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం లో బీసీల లో అనుమానాలు తలెత్తుతున్నాయి అన్నారు సెప్టెంబర్ 30 లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు రావడంతో బీసీ రిజర్వేషన్ల పెంపునకు ఎటువంటి అడ్డంకి కాదని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అంశంపై చర్యలు తీసుకునేందుకు తగిన సమయం లభించిందని రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి నెలరోజుల సమయం సరిపోతుందని రిజర్వేషన్లను పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు ఎట్టి పరిస్థితుల్లో సహించరని రాజ్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని 73 -74 వ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 %ణ%6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్రానికి ఇచ్చిందన్నారు ఇప్పటికైనా బీసీల విషయంలో రాజకీయాలు చేయకుండా చిత్తశుద్ధితో రిజర్వేషన్ల అమలుకు కార్యచరణ చేపట్టాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల పెంపు అంశమై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో తెలంగాణలో ఉన్న అన్ని పార్టీలతో పాటు టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఫెయిల్ అయ్యాయని అన్నారు.

# సమాజంలో షార్ట్ ఫిలిం మార్పు తీసుకురావాలి.

**నేటి సోషల్ మీడియా అనార్థాలను అరికట్టాలి**

**తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి**

**డైరెక్టర్ అశోక్ ను అభినందించిన డీఎస్పీ**



**తాండూరు జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** సోషల్ మీడియా ద్వారా నేటి సమాజంలో యువత పక్కదారి పడుతూ అనేక అనర్థాలకు క పాల్పడుతున్నారు ఇలాంటి అనర్థాలను నివారించేందుకు తీస్తున్న మంచి షార్ట్ ఫిలిం ' ఇన్నా అని తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి కొనియాడారు. శ్రీ దత్త సాయి ప్రొడక్షన్, షార్ట్ ఫిలిం డైరెక్టర్ డాన్స్ మాస్టర్ అశోక్ రూపొందుతున్న ' ఇన్నా' అనే షార్ట్ ఫిలిం షూటింగ్ శుక్రవారం తాండూరు పట్టణ కేంద్రంలోని ఆదర్శనగర్ పాతకుంట కట్ట మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి హాజరై క్లాప్ కొట్టారు, మరోవైపు వినాయక గ్రూప్ ఆఫ్ చైర్మన్, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ కెమెరా స్విచ్ ఆన్ చేసి షూటింగ్ను ప్రారంభించారు. తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ యూట్యూబ్ తదితర వంటి వాటిలో వస్తున్న అనర్థాలను చూసి సమాజంలో కూడా అలా చేసి చాలామంది ఇబ్బందులకు గురయ్యారని అన్నారు ముఖ్యంగా యువత అనేక అనర్థాలు చేసి జైలు కూడా వెళ్లారని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అనర్థాలను అరికట్టడం అదేవిధంగా సోషల్ మీడియాను మంచి కోసం ఉపయోగించడం వంటి వాటిని గ్రహించాలని అన్నారు. ఇందుకోసం నిర్మిస్తున్న ఇన్నా అనే షార్ట్ ఫిలిం అందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందని సమాజంలో కూడా మార్పు వస్తుందని నమ్మకం ఉందని అన్నారు. ఈ ఇన్నా ఫిలిం డైరెక్టర్ అశోక్ నిర్మిస్తున్న ఫిలింలో యువతకు మంచి మెసేజ్ ఉంటుందని అన్నారు. అలగే డైరెక్టర్ అశోక్ మాస్టర్ మాట్లాడుతూ ఇన్నా అనే షార్ట్ ఫిలిం ప్రస్తుతం యువత సోషల్ మీడియాలో చేస్తున్న అఘాయిత్యాలు అమానవీయ సంఘటనలకు వాటి మార్పు కోసమే ఈ షార్ట్ ఫిలింను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న వినాయక గ్రూప్ ఆఫ్ చైర్మన్ విట్టల్ నాయక్ అలాగే నాతోటి కళాకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం జగదీష్, కెమెరా దివ్యసంజయ్, వెంకటేశం, డైలాగ్స్ అనిల్, భరత్, నటీనటులు బాలయ్య, వెన్నెల, వైష్ణవి, సరిత పవార్, విక్రమ్, సునీత, సుదిత, జీ తెలుగు హైమావతి, సాయి స్పందన, సహకారం విఠల్, కృష్ణయ్య, అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన

# లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం



కోల్‌కతా, **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న

**డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల వాసర్ గ్రామం ఆప్తుడు ఎసప్ప పిఎసిఎస్ డైరెక్టర్ గారి కూమారుడి నూతన గృహప్రవేశం సంగారెడ్డి పోతిరెడ్డి పల్లి చౌరస్తా కాలనీ ప్రారంభం వేడుకలో పాల్గొని రిబ్బన్ కంటింగ్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి , వారితోపాటు గుండెరావ్ పాటిల్.ఎసప్ప పిఎసిఎస్ డైరెక్టర్. బాబు రావు. అర్జున్ మాజీ ఎంపీటీసీ. రెడ్డి.సాయిలు తదితరులు పాల్గొన్నారు .

# మున్సిపల్ సామాగ్రి కొనుగోలు పెద్ద స్కాం

**మాజీ కౌన్సిలర్ సంగీత ఠాకూర్**

**పారిశుద్ధ్య సామాగ్రి కొనుగోలు పై సమగ్ర వివరాలు తెలపండి**

**ఆర్టీఐ ద్వారా దరఖాస్తు**



**తాండూరు 27 జూన్ (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కోసం కొనుగోలు చేసిన వస్తువులు, సామాగ్రి లో పెద్ద స్కాం చోటు చేసుకుంది అని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం మాజీ కౌన్సిలర్ సంగీత ఠాకూర్ మున్సిపల్ సామాగ్రి కొనుగోలు పై పూర్తి సమాచారం అందించాలని మున్సిపల్ అధికారులకు ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేశారు. అనంతరం ఆమె మీడియా మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రూ.50లక్షలు వెచ్చించి వస్తువులు, నూనె, సామాగ్రి కొనుగోలు విషయంలో పెద్ద స్కాం జరుగుతుందని పలు పత్రిక కథనాలు కూడా వచ్చాయని అన్నారు. దీనిపై పూర్తి సమాచారం అందించాలని మున్సిపల్ అధికారులకు ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. గత కౌన్సిల్ సమావేశంలో ఇదే వి షయంపై కార్మికులకు వస్తువులు కొనుగోలు చేసేందుకు రూ. 40లక్షలతో కూడిన అంశాన్ని ప్రవేశ పెడితే.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో వ్యతిరేకించడం జరిగిందని తెలిపారు ఆయన కూడా రూ.40లక్షలు కాకుండా రూ.10లక్షలు పెంచి రూ.50లక్షలతో కొనుగోలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రూ.300ల చీరను రూ. 1800లు వెచ్చించినట్లు, గత సంవత్సరం మిగిలిన పాత సామాగ్రిని కోసం అనవసర ఖర్చు చేసినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. దీనిపై పూర్తి వివరాలు ఆర్టీఐ ద్వారా సేకరించి, కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. తక్షణమే ఈ విషయంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించి నిజ నిజాలను బయటికి తీయాలని డిమాండ్ చేశారు.

# రూ. 30వేలు విలువ ఎండు గంజాయి పట్టివేత

**ఓ వ్యక్తి హ్యాండ్ బ్యాగులో 1.2కిలోల గంజాయి**

**వ్యక్తి పై కేసు నమోదు చేసిన తాండూరు పోలీసులు**






**తాండూరు, 27 జూన్ (రిపబ్లిక్ న్యూస్)** అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తి నీ తాండూరు పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా అతని వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగులో ఎండు గంజాయి లభ్యమయింది దీంతో అతన్ని అరెస్టు చేశారు. శుక్రవారం తాండూరు పట్టణ పోలీస్టేషన్ లో స్థానిక డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పట్టణ సీఐ సంతోష్ కుమార్ తో కలిసి గంజాయి కి సంబంధించిన వివరాలను వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం తాండూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో ఓ యువకుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అక్కడ నే ఉన్న సీఐ సంతోష్ కుమార్ ఎస్ఐ అంబర్యా, తన సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ అతని వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగును పరిశీలించగా అందులో 1.2కిలో ఎండు గంజాయి లభించింది. వెంటనే వ్యక్తి నీ అదుపులోకి తీసుకుని విచారించగా యాలాల మండలం రాస్నం గ్రామానికి చెందిన లాల్ మహమ్మద్ అని గుర్తించారు. పోలీస్ స్టేషన్ తరలించి,పూర్తి విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. స్వాధీనం చేసుకున్న 1.2కిలో గంజాయి రూ. 30వేలు విలువ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఎవ రైనా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ అనుమానాస్పద వ్యక్తిని అదుపులో తీసుకున్న హెడ్ కానిస్టేబుళ్లు అంజద్, శివకుమార్, కానిస్టేబుళ్లు సాయప్ప, షబ్బీల్ లను డి.ఎస్.పి అభినందించారు.

# చెరువులోకి దిగి ముగ్గురు యువకుల గల్లంతు

ఏలూరు,: ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండల పరిధిలో విషాదం చోటుచేసుకుంది. చేపలు పట్టేందుకు చెరువులోకి దిగి గల్లంతైన ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న రవ్వారిగూడెం గ్రామానికి చెందిన యువకులు మడి దేవేంద్ర కుమార్ (18), తెల్లం సీతారామరాజు (30), తెల్లం కిశోర్ (21) శుక్రవారం మధ్యాహ్నం దండిపూడి సమీపంలో ఉన్న చెరువులో చేపలు పట్టేందుకు దిగారు. లోతు ఎక్కువ ఉండడంతో ప్రమాదవశాత్తు ముగ్గురు గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సాయంతో మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో సీతారామరాజు, కిశోర్ సొంత అన్నదమ్ములు కావడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

-----

# మోహిత్ రెడ్డికి దక్కని ఊరట



:అమరావతి **జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీ మద్యం కేసులో నిందితుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట దక్కలేదు. క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. మద్యం కేసులో ఏ 39గా ఉన్న మోహిత్‌రెడ్డి ఎఫ్ఐఆర్‌లో తన పేరు తొలగించాలని, అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై దిగువ కోర్టులో విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని తేల్చి చెప్పింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

## శారీ ఫంక్షన్ లో పాల్గొన్న కల్హేర్ మండలం తాజా మాజీ జెడ్పీటిసి జి నరసింహా రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మాసాన్ పల్లి విలేజ్ కి చెందిన మాజీ వార్డ్ మెంబర్ గాబ్రెల్ కూతుర్లు ,కుమారుని శారి ఫంక్షన్ మాసాన్ పల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ లోజరిగినందున ఫంక్షన్ కు హాజరై ఆశీర్వదించిన తాజా మాజీ జెడ్పిటిసి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మాజీ కోఆప్షన్,సభ్యులు,అలీ ,సాయిరెడ్డి,బైండ్లపోచయ్య,బాలయ్య,రూబెల్ ,జైపాల్ ,ఎల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## పొన్న యాదగిరికి ఆస్పత్రి వైద్య ఖర్చుల అవసరం నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్వోసీ చెక్కు అందజేత జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం మాసన్ పల్లి గ్రామానికి చెందిన పొన్నం యాదగిరికి ఆస్పత్రి వైద్య ఖర్చుల అవసరం నిమిత్తం మంజూరైన రూ. 2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ,ఎల్వోసీ పత్రాన్ని శుక్రవారం జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ తన నివాసంలో అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ.. పేదల కార్పొరేట్ వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి ఆపద కాలంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో మాజీ సర్పంచ్ గోపాల్ తదితరులు ఉన్నారు.

## కార్మికుల సమస్యలు

### పరిష్కరించండంటే.. అరెస్టులు చేస్తారా!

**-సిఐటియు జిపి కార్మిక,నాయకులు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలం,
మానూర్ జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు చలో హైదరాబాద్ కార్యక్రమం తలపెట్టిన సందర్భంగా మనూరు మండల కేంద్రంలో కార్మికులను వెళ్లకుండా శుక్రవారం అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిపి కార్మిక యూనియన్ నాయకులు నర్సింలు, ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలని.. చలో హైదరాబాద్ వెళ్తే అరెస్టు చేయడం అనేది దుర్మార్గమని అన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ,సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాద్లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు కలిశారు. ఆగస్టు 7న జగ్గారెడ్డి కుమార్తె జయరెడ్డి పెళ్లి పత్రికను సీఎం దంపతులకు అందజేశారు. ఆయన వెంట భార్య టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలారెడ్డి, కుమార్తె, కుమారుడు జయరెడ్డి, భరత్ సాయి రెడ్డి ఉన్నారు.

## వికసిత్ భారత్ బీజేపీ తోనే సాధ్యం

### నారాయణఖేడ్ బీజేపీ యువ నాయకులు యం.రాజ్ గౌడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో బిజెపి యువ నాయకుడు రాజగౌడ్ మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ గారి సారథ్యంలో అభివృద్ధి చెందుతుందని బీజేపీ నారాయణఖేడ్ నియోజకవర్గ యువ నాయకులు యం.రాజ్ గౌడ్ అన్నారు. నరేంద్రమోడీ గారు 11 సంవత్సరాల కాలంలో ఆయుస్మాన్ భారత్ ద్వారా అందరికి నాణ్యమైన వైద్యం పీఎం ఈజీపి, ముద్ర యోజన ద్వారా లోన్లు,గ్రామ సాడక్ ద్వారా గ్రామాలలో రోడ్లు, జాతీయ రహదార్లకి పెద్ద పీఠ వేశారు.స్వచ్ఛ భారత్ ద్వారా పట్టణ, గ్రామాలలో పారిశు ధ్యం, ఇల్లు లేని పేదల కోసం పీఎం ఆవాస్ యోజన ద్వారా ఇండ్ల మంజూరు,అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ అభివృధి పరిచి 4వ స్థానంలో ఉంచారాని అన్నారు. పీఎం కిసాన్ యోజన ద్వారా రైతులకు మేలు జరుగుతోందని అన్నారు.రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న నారాయణఖేడ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండల షాపూర్ గ్రామం అప్పుడు జగన్నాథ్ బీరదర్ కూతురి వివాహ వేడుక బీదర్ ఫంక్షన్ హల్ లో పాల్గొని ఆశీర్వదిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు గుండెరావ్ పాటిల్ మాజీ సర్పంచ్ ఖుశల్, శ్రీకాంత్ స్వామి, రవికుమార్ ,జగన్నాథ్ ,బాబురావు, శివకుమార్,అనిల్ పాటిల్,అర్జున్ మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు .

## సంగారెడ్డి మంజీరా బ్యారేజీ మరమ్మత్తులకు రూ.3.50 మంజూరు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి మండలం కల్పగురు శివారులోని మంజీరా బ్యారేజీ మరమ్మత్తులకు రూ. 3.50 కోట్ల నిధులు ప్రభుత్వ మంజూరు చేసిందని నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ అన్నారు. సంగారెడ్డి మండలం కల్పగురు శివారులోని మంజీరా బ్యారేజీ శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బ్యారేజ్ కి ఎలాంటి పగుళ్లు లేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కొండాపూర్ మండలము లో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం,కొండాపూర్ పరిధిలో ఎస్సై సోమేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్సై మాట్లాడుతూ వాహనాలు రోడ్డుపైకి తెచ్చే సమయంలో అన్ని పత్రాలు ఉంచుకోవాలని చెప్పారు. సరైన పత్రాలు లేకుంటే జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా లో అండర్ క్రాస్ లైన్ వేయించాలని మెదక్ ఎంపీని కోరిన దేవస్థానం సభ్యులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**



గణేష్ గడ్డ దేవస్థానం ఎదురుగా కొత్తగా నిర్మిస్తున్న జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నందున భక్తులు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. కావున బ్రిడ్జి కింది నుంచి భక్తులు రావడానికి పోవడానికి అండర్ క్రాస్ లైన్ వేయించగలరని ఎంపీ రఘునందన్ ని దేవస్థానం సభ్యులు కోరారు. ఈ విషయమై ఎంపీ సానుకూలంగా స్పందించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అండర్ పాస్ లైను వేయించడానికి పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యను తొందరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## సంగారెడ్డి వసతి గృహాలకు మౌలిక వసతులు కల్పించాలి

### -యుఎస్ఎఫ్ఎ రాష్ట్ర అధ్యక్షుడు రవి డిమాండ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహాలకు మౌలిక వసతులు కల్పించాలని యుఎస్ఎఫ్ఎ రాష్ట్ర అధ్యక్షుడు రవి డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని వసతి గృహంలో విద్యార్థులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు అవుతున్న ఇప్పటివరకు పుస్తకాలు అందించలేదని చెప్పారు. సమస్యల పరిష్కరించకుంటే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు.

## జీవో 49 రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి జూపెల్లి కృష్ణ రావు

### ఆదివాసుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీ సోయం బాపూరావు



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జూన్ 26 (రిపబ్లిక్ న్యూస్):-**
ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కేబి కాంప్లెక్స్ లో నిర్వహించిన సమావేశంలో మంత్రి జూపెల్లి కృష్ణారావు తో కలిసి మాజీ ఎంపీ సోయం బాపూరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసులకు నష్టం కలిగే పనులను ప్రభుత్వం ఎప్పటికి చెయ్యదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి కొన్ని రోజుల్లోనే జీవో 49ని రద్దు చేస్తామని అదివాసులకు హామీ ఇచ్చారు. దింతో మాజీ ఎంపీ సోయం బాపూరావు గారు ప్రభుత్వనికి, మంత్రి జూపల్లి కృష్ణ రావు గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణ్ ఖేడ్ పట్టణం నుంచి కాళేశ్వరం టూర్ కు బస్సులను షెడ్యూల్ ప్రకారం నడిపించేందుకు సిద్ధం- మేనేజర్ కృష్ణమూర్తి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
నారాయణ్ ఖేడ్ పట్టణం నుంచి కాళేశ్వరం టూర్ కు డీలక్స్, ఎక్స్ ప్రెస్ బస్సులను డిప్యూటీ రీజినల్ మేనేజర్ కృష్ణమూర్తి, స్థానిక డిఎం మల్లేశంతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం తీర్థయాత్రలకు స్పెషల్ బస్సులను షెడ్యూల్ వారీగా నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో డిపో అధికారులు దశరథ్, నర్సింలు, నెహ్రు, బీరయ్య, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిజిల్లా లోని పది వ తరగతి సప్లమెంటరీపరీక్ష లో 55. 90% ఉత్తీర్ణత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పదవ తరగతి సప్లమెంటరీ ఫలితాలను విడుదల చేసినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. మొత్తం 195 మందికి 109 మంది ఉత్తీర్ణులై 55. 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. వీరిలో బాలురు 117 మందికి 61 మంది ఉత్తీర్ణులై 52. 14 శాతం, బాలికలు 78 మందికి 48 మంది 61.54 సాధించినట్లు పేర్కొన్నారు.

## నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**అనంతపురం, జూన్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం రాత్రి జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి/ డిఎల్ఎన్సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 19 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, అందులో 12 ఆమోదించగా, 3 తిరస్కరించగా, 4 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి 28 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, అందులో 24 క్లెయిమ్స్ ని ఆమోదించగా, 4 క్లెయిమ్స్ ని పునః పరిశీలించాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ హెచ్ జి మహిళల జీవన ప్రమాణాల మెరుగుదలకు సూక్ష్మ ప్రణాళికలు రూపొందించాలి

### ఉన్నతి, స్త్రీనిధి రుణాలు వేగవంతంగా రికవరీ చేయండి..

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల..జూన్.. 27 (రిపబ్లిక్ న్యూస్)**
స్వయం సహాయ సంఘాల మహిళల జీవన ప్రమాణాల మెరుగుదలకు, ఉపాధి కల్పించడానికి వార్షిక సూక్ష్మ ప్రణాళికలను త్వరితగతిన రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిఆర్డిఎ, వెలుగు అంశాలపై డిపిఎంలు, ఎపిఎంలు, సిసిలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను పటిష్టంగా రూపొందించి ముందుకు వెళ్లాలని తెలిపారు. పాడి పశువుల పెంపకంపై ఆసక్తి కలిగిన స్వయం సహాయ సంఘాలకు చేయూతను అందజేయాలన్నారు. అదే విధంగా కిచెన్ గార్డెన్స్, కంపోస్ట్ పిట్స్ కు సంబంధించి డ్వామా సిబ్బందితో సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం ఉన్నతి పథకం క్రింద సున్నా వడ్డీతో రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణాలు తిరిగి చెల్లింపు పై సంఘాలకు అవగాహన కల్పించి వాటి వసూళ్లపై ఏపిఎంలు దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
శనివారం 28 జూన్ 2025

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా

## సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాలపై విస్తృత అవగాహన

**నంద్యాల క్రైం, జూన్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిస్థాయిలో పోలీసుల సాన్నిహిత్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా శుక్రవారం పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాల నియంత్రణకు పోక్స్ యాక్ట్ గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు,ఈ చట్టం ప్రకారం బాలబాలికలపై ఎలాంటి లైంగిక దాడి, వేధింపులు చేసిన శిక్షార్హులు అవుతారని తెలియచేసారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు.నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి. ఫేక్ లింక్స్, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా వచ్చే మోసపూరిత ఏపికే ఫైల్ మొదలైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలిఅని సూచించారు. మహిళల భద్రత, సురక్షిత జీవనం



లక్ష్యంగా "శక్తి" మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 పనిచేస్తుంది. అత్యవసర సమయంలో ఎస్.ఓ.ఎస్ బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు. మహిళలు, యువతులు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్‌ను వినియోగించాలి. జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు



వారి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# కర్నూలు డీఈఓ ఆఫీస్ ముట్టడి చేసిన ఆర్టీఇ పేరెంట్స్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**
ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం 2009 ఆర్టిఏ 12 (1) సి ప్రకారం కర్నూలు జిల్లాలో 2289 మంది విద్యార్థులకు గాను 1000 మంది విద్యార్థులు దాకా పాఠశాలలో విద్యార్థులు చేర్చుకోవడం జరిగింది మిగతా విద్యార్థుల విషయంలో క్రెడ, రవీంద్ర, అతిన , సెయింట్ జోసెఫ్, సిస్టర్ స్టాన్సిలాస్ ,శాంతినికేతన్ , కల్లూరు ఆదిత్య స్కూలు పలు పాఠశాలల వారు ఎటువంటి కారణాలు చూపకుండా జిల్లా విద్యాశాఖ అధికారి ఆజ్ఞలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఏమైనా చేసుకోండి అంటూ ధిక్కారంతో విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు నిజానికి ఈ చట్టప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తంగా ఉన్న విద్యార్థుల శాతంలో 25 శాతం ఉచితంగా బడుగు బలహీన వర్గాలకు పేద పిల్లలకు సీట్లు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని ఉంది కానీ ధన దాహంతో కేవలం ధనార్జనే ధ్యేయంగా ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఆర్ టిఇ పరిధిలో విద్యార్థులకు అడ్మిషన్ ఇచ్చిన పాఠ్యపుస్తకాల




విషయంలో అత్యధికంగా డబ్బులు వసూలు చేస్తూ నోట్ బుక్స్ కూడా స్కూల్లోనే కొనాలని బయట ఎక్కడ కొనకూడదని విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు ప్రైవేటు స్కూళ్లకు మా పిల్లలను చదువుకోవడానికి పంపిస్తున్నామా లేక చదువులు కొనుక్కోవడానికి మేము వెళ్తున్నామా అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు చట్టాన్ని ధిక్కరిస్తూ ప్రభుత్వాన్ని సవాల్ చేస్తూ ఇచ్చేది లేదు అనే వివిధ చిన్న చిన్న కారణాలు చూపెడుతూ మేము కోర్టుకు పోతున్నాము ఇప్పుడు ఇయ్యము అంటూ బెదిరిస్తూ పిల్లలకు సీట్లు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూనారు శు




క్రవారం దాదాపు 150 మందికి పైగా ఆర్టీఇ పేరెంట్స్ డిఈఓ కార్యాలయాన్ని ముట్టడించారు విద్యాశాఖ అధికారులు ఈ విషయం పై జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ఇదివరకే ఈ స్కూలుకు సంబంధించి నోటీసులు జారీ చేశామని ఇంకా కఠిన నిర్ణయాలు తీసుకొని కచ్చితంగా అందరికీ సీట్లు ఇచ్చే విధంగా ఆజ్ఞలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు

# జిల్లాను చెత్త రహితంగా రూపొందించడంలో బాధ్యతగా పనిచేయాలి

**స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ కార్యక్రమాలలో మెరుగైన ఫలితాలు సాధించాలి**

**పిఆర్ వన్ యాప్ లో సరైన డేటాను నమోదు చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల..జూన్..27 (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లాను చెత్త రహితంగా రూపొందించడంలో బాధ్యతయుతంగా పనిచేయాలని ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శిలను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ 2025 పై ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శిలకు ఒకరోజు జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను పారిశుద్ధ్యపరంగా పరిశుభ్రంగా ఉండేలా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాకు స్వచ్ఛ సర్వేక్షణ టీమ్స్ రావడం జరుగుతోందన్నారు. అకడమిక్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న గ్రామాలను పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పరిశుభ్రంగా ఉన్న గ్రామాలకు ర్యాంకులు కేటాయిస్తారని చెప్పారు. అందుకు ఐఐఎంఎస్ డేటా నుండి వారు ఎంపిక చేసుకున్న గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ అంశాలపై నిర్వహిస్తున్న కార్యకలాపాలను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిశుభ్రతను బట్టి మార్కులు నిర్ణయించడం జరుగుతోందన్నారు. గ్రామంలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సంత మార్కెట్లు, అంగన్వాడీ, పాఠశాలలు, ఎక్కువ జన సమూహాలు ఉండే ప్రాంతాలలో స్వచ్ఛత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డిలు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల ఫోటోలను వెక్టార్ హైజీన్ యాప్ లో ఆశా, ఎఎన్ఎంలు అప్లోడ్ చేయగానే, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వెంటనే చెత్తను క్లియర్ చేయాలని సదరు అంశాన్ని కూడా ఆశా, ఎఎన్ఎంలు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా వర్షాకాలంలో డయేరియా ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుందని అందుకు ఎంపిడిఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు.పిజిఆర్ఎస్ సర్వే, గ్రామ సచివాలయ సర్వేలపై ముఖ్యమంత్రి నేరుగా సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. జిల్లా, మండలంలో నిర్వహించే




సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనంకు సంబంధించి వస్తున్న దరఖాస్తులను నేరుగా ఎంపిడిఓలు పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూడాలన్నారు. వైద్య సహాయం, ఆర్థిక సహాయం కోసం ప్రజలు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వెంటనే జిల్లా యంత్రాంగానికి పంపాలని, వాటిని పరిశీలించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ లో అమలు చేయాల్సిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన చర్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో డిపిఓ లలితా బాయి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిఎల్పిఓ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.

# రామ సుబ్బారెడ్డిది ముమ్మాటికి హత్యే

- రాష్ట్రంలో లోపించిన శాంతి భద్రతలు
- మద్యం మత్తులోనే హత్యలు
- గ్రామాల్లో వీధి వీధికి బెల్ట్ షాపులు
- మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

**మహానంది, జూన్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన మునగాల రామసుబ్బారెడ్డిది ముమ్మాటికీ హత్యే అని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆరోపించారు. గ్రామానికి చెందిన మునగాల రామసుబ్బారెడ్డి మృతదేహాన్ని శుక్రవారం సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ఈత వచ్చిన వ్యక్తి బావిలో పడి ఎలా మృతి చెందుతాడని ప్రశ్నించారు. మద్యం తాగేందుకు పిలిస్తేనే వెళ్లాడని,



ప్రమాదవశాత్తు పడితే శరీరంపై గాయాలు ఎలా ఉంటాయని అన్నారు. ఇది ముమ్మాటికి హత్యే అని, శరీరంలోని పలు భాగాల్లో గాయాలు ఉండటమే అందుకు నిదర్శనమని అన్నారు. గ్రామాల్లోని ప్రతి వీధిలో బెల్ట్ షాపులు ఉన్నాయని, డోర్ డెలివరీ ఇస్తున్నారన్నారు. మద్యం మత్తులోనే హత్యలు



జరుగుతున్నాయని చెప్పారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఇది మూడో హత్య అని తెలిపారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పాలన నడుస్తుందని విమర్శించారు. శాంతిభద్రతలు అసలు లేవని ఎవరైనా ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.

# గోల్డ్ మెడల్ సాధించిన వంకదార తేజస్విని.

## - అభినందించిన గ్రామస్తులు.






**సిరివెళ్ల, జూన్ 27, రిపబ్లిక్ న్యూస్::** సిరివెళ్లమండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వైయస్సార్ నాయకులు సుబ్బ సత్యనారాయణ, అనురాధమ్మ దంపతుల కూతురు తేజస్విని కి డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా కోటపాడు గ్రామంలో కేక్ కట్ చేసి ఇరివురి పంచిపెట్టి సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు అభినందించారు.. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వంకధార అనురాధమ్మ సుబ్బ సత్యనారాయణ గారి కూతురు తేజస్విని పాండిచ్చేరిలో డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు, మండల వైయస్సార్ నాయకులు అభిమానులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేజస్విని గోల్డ్ మెడల్సే కాకుండా ఎక్కువ డాక్టర్ రేట్ పట్టాలు పోంది ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం చేసిన టీచర్లు



**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)** ఓర్వకల్లు మండలంలో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి గారి అధ్యక్షతనబదిలీలపై వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులు రామాంజనేయులు, చంద్రశేఖర్, రాజు, భాస్కర్, శం సునిస వీరికి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బదిలీలపై వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు చక్కగా విద్యాబుద్ధులు నేర్పించి పాఠశాలను క్రమశిక్షణగా నడవడానికి కృషి చేసినారని ఇదేవిధంగా బదిలీలపై వెళ్లిన పాఠశాలల్లో కూడా విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించి విద్యాబుద్ధులను పెరిగేలా చేసి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని కోరారు అనంతరం బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులను శాలువా వేసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉద్యోగ అవకాశాలు కల్పించండి : ఎమ్మార్పీఎస్ డిమాండ్



**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**
ఓర్వకల్లు మండల పరిధిలోని భూమిలేని మాదిగ కుటుంబాలకు ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఖాళీ భూములను కేటాయించి జీవన ఉపాధికి భరోసా కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఓర్వకల్లు తాసిల్దార్ విద్యాసాగర్ ని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు అధిక సంఖ్యలో భూమిలేని పరిస్థితుల్లో కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్నారు వారికి వ్యవసాయ భూములు కేటాయిస్తే గౌరవప్రదమైన జీవితం గడపగలుగుతారని తెలిపారు అలాగే స్థానిక పరిశ్రమిక కంపెనీలు ప్రాజెక్టులో మాదిగలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ,మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన ఏ ,బి ,సి, డి, వర్గీకరణకు అనుగుణంగా మాదిగలకు ప్రధానత కల్పిస్తూ ప్రభుత్వం మరియు ప్రవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తేవాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు

# లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల.. జూన్..27 (రిపబ్లిక్ న్యూస్)**
పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంత్రి ఫరూక్ గారి క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కొట్టాల శివ నాగిరెడ్డి , ప్రేమ్ నాథ్ రెడ్డి , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహానంది చిరుత పులి దాడిలో ఆవు దూడ మృతి

**మహానంది, జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
మహానంది సమీపంలోని శ్రీ వెంకటేశ్వర పశు పరిశోధన స్థానానికి చెందిన ఓ ఆవు దూడ చిరుతపులి దాడిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఒంగోలు జాతి పరిశోధన స్థానానికి చెందిన ఆవులు, కోడె దూడలు సమీపంలోని సైఫన్ వద్ద మేత మేస్తుండగా చెట్ల పొదల్లో నుంచి వచ్చిన చిరుతపులి దాడి చేసింది. దీంతో లేగ దూడ (పడ్డ) మృతి చెందింది. విషయం తెలుసుకున్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ధర్మారావు, సిబ్బంది దూడ కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించారు. విషయం తెలుసుకున్న అడవిశాఖ డిఆర్ఓ హైమావతి ఎఫ్ బి ఓ ప్రతాప్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు పంట పొలాల్లో చిరుత పులి పాదముద్రలు ఉన్నట్లు గుర్తించారు.






printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# రెండవ రోజు కొనసాగిన స్విమ్స్ కార్మికుల రిలే నిరాహార దీక్ష

## దీక్షలో కూర్చున్న వారికి పూలమాలవేసి దీక్షను ప్రారంభించిన సి. ఐ. టి. యు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి.

**తిరుపతి టౌన్ 27 జూన్( రిపబ్లిక్ న్యూస్ ):**

స్విమ్స్ యాజమాన్యం కార్మికుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరి విడనాడి సమస్యలు పరిష్కరించాలని గత రెండున్నర ఏళ్లుగా అధికారులకు విన్నవించిన పరిష్కారం కానీ నేపథ్యంలో నిన్నటి దినం 26 జూన్, సిమ్స్ క్యాజువాలిటీ ఎదురుగా కార్మికులు టెంటు వేసి నిరసన దీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిరసన దీక్షలో కూర్చున్న ఆ యూనియన్ నాయకులు జి.రవి, బి సూరి, బి.వెంకటేష్, సుబ్రహ్మణ్యం, పి.వెంకటేష్, కోటయ్య, బాలకృష్ణ తదితర నాయకులకు సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి క%శీ%దారపు మురళి పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా కందారపు మురళి, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్, సీ.ఐ.టీ.యూ నగర ప్రధాన కార్యదర్శి ఎం. మాధవ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. స్విమ్స్ యాజమాన్యం తమ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికీ నిరసనగా నేటి నుండి రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని 28వ తేదీ డీ.సీ.ఎల్ కార్యాలయంలో జరిగే చర్చలు సఫలం కాకపోతే 30వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. స్విమ్స్ లో కొందరిని కాంట్రాక్ట్ కార్మికులుగా మరి కొందరిని కార్పొరేషన్ ఉద్యోగులుగా పరిగణిస్తూ వివక్షత చూపుతున్నారని అన్నారు. అందరినీ కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించాలని, మూడో తరగతి ఉద్యోగులందరికీ వేతనాలు పెంచి, వార్డుబాయ్ లకి మాత్రమే వేతనాలు పెంచలేదని





దీనికి కారణం. వారి హోదాలో శానిటేషన్ అనే పేరును పేర్కొనడమే కారణమని చెబుతున్నారని అన్నారు. ఇది ఎంతవరకు సమంజసమని తాము ప్రశ్నిస్తే వారం రోజుల్లో సరిదిద్ది వేతనాలు పెంచుతామని ఏడాదికాలంగా చెబుతూనే ఉన్నారని స్విమ్స్ యాజమాన్యం సి.ఐ.టి.యు నేతలతో గత ఏడాది జరిగిన చర్చల్లో రాతపూర్వకంగా రాసి అమలు చేస్తామన్న హామీలు కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. స్విమ్స్ లో కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం ఆణవాయితీగా మారిపోయిందని సెక్యూరిటీ లో పనిచేస్తున్న కొంతమందిని కార్పొరేషన్లు కొంతమందిని రిలీవర్సగా కొంత మందిని పెట్టడం, అదే వివక్షత తో వార్డుబాయ్ లను కూడా కొంతమందిని రిలీవర్ గాపెట్టడం, ఈ విధానం సరైంది కాదని ఒకచోట పనిచేస్తున్న కార్మికులందరినీ శ్రీ లక్ష్మీ శ్రీనివాస మేన్ పవర్ కార్పొరేషన్ లోనే ఉంచాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీస్ ఇచ్చిన 14 రోజుల తర్వాత ఏ క్షణంలోనైనా కార్మికుల సమ్మె చేసే హక్కు ఉన్న స్విమ్స్ ఆసుపత్రికి రోజు వందలాదిమంది పేషెంట్లు వస్తున్నరీత్యా మానవత్వంతో కార్మికులు చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకుందాం అని సమ్మె వారం రోజులు వాయిదా వేయడం జరిగింది. అయినా యాజమాన్యం తన మొండి వైఖరి ప్రదర్శించడంతో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికులు పెట్టిన తొమ్మిది డిమాండ్లను బేషరతుగా అంగీకరించి అమలు చేయాలని లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి యాజమాన్యం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో స్విమ్స్ కార్మికులు పాల్గొన్నారు అంటూ స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మరియు సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్ మీడియా తో తెలిపారు కాగా ఈ దినం , రెండవ రోజు కూడా స్విమ్స్ కార్మికుల రిలే నిరాహార దీక్ష కొనసాగింది.

# విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించి ముందుకు నడిపించే బాధ్యత మీదే..

## పాఠశాల కళాశాల యాజమాన్యాల సమావేశంలో.. మదనపల్లి డిఎస్పీ ఎస్.మహేంద్ర

**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జూన్ 27**

మదనపల్లి డిఎస్పీ గారి కార్యాలయంలో ప్రైవేటు పాఠశాల కళాశాలల కరస్పాండెంట్స్ మరియు ప్రిన్సిపాల్స్ తో డిఎస్పీ గారు శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు..జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, మదనపల్లి పట్టణంలోని ప్రైవేటు పాఠశాల కళాశాలల యాజమాన్యాలతో ఈరోజు సాయంత్రం మదనపల్లి సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయం ఆవరణలో మదనపల్లి డిఎస్పి శ్రీ.ఎస్. మహేంద్ర గారు సమావేశం నిర్వహించారు. గురువారం జరిగిన అంతర్జాతీయ యాంటీ డ్రగ్ డే ర్యాలీని విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. వారికి పలు సూచనలు సలహాలు తెలియచేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ గారు మాట్లాడుతూ.. విద్యార్థులను బంగారు భవిష్యత్తు వైపు నడిపించే బాధ్యత మీదే అంటూ..పాఠశాల ఆవరణలో,వెలుపల విద్యార్థుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలు, లైంగిక వేధింపుల నివారణకు పోక్సో (%ూూజూూ%) చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు.

కళాశాలల్లో ర్యాగింగ్ నివారణకు చేపట్టాల్సిన





చర్యలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ర్యాగింగ్ వల్ల కలిగే తీవ్ర పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. పాఠశాలలు, కళాశాలల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, విద్యార్థులు సురక్షితంగా రోడ్డు దాటడానికి తీసుకోవాల్సిన చర్యలు. ఉదాహరణకు, పాఠశాల బస్సుల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలు ఉండాలన్నారు. సైబర్ నేరాలు (ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం), మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి పర్యవేక్షణ ప్రాముఖ్యత. ఇది నేరాలను నివారించడంలో, నిందితులను గుర్తించడంలో సహాయ పడుతుందన్నారు.

ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సహాయం ఎలా పొందాలి, పోలీసులకు సకాలంలో సమాచారం ఎలా అందించాలి వంటి విషయాల గురించి చర్చించారు.

ప్రతి పాఠశాల మరియు కళాశాలలో కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని. పాఠశాల మరియు కళాశాల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని, ఈ సందర్భంగా డిఎస్పీ గారు తెలియజేశారు. ఈ సమావేశంలో మదనపల్లి ఒకటో పట్టణ ఇన్స్పెక్టర్ ఎరిషా వలి, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. రామచంద్ర, తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్, కళా వెంకటరమణ వారికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల కరస్పాండెంట్స్ మరియు ప్రిన్సిపాల్ లు పోలీసు శాఖకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సమావేశంలోమదనపల్లి పట్టణంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# హార్సిలీహిల్స్ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయిస్తే సహించం....

## పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయాలి....

## కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్,వామపక్ష ప్రజాసంఘాలు అభ్యంతరం....

**మదనపల్లి( రిపబ్లిక్ న్యూస్) జూన్ 27**

మదనపల్లి సమీపంలో ఉన్న ఆంధ్ర ఊటీగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ లో కార్పొరేట్ సంస్థకు భూములు అప్పగించడాన్ని
మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డిసాహెబ్,సిపిఐ,ఏఐటియుసి,ఆమ్ఆద్మీ,సిపిఎం, బాస్ సంస్థ నాయకులు వ్యతిరేకించారు. ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌ను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చొరవ తీసుకొని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు,సీపీఐ పార్టీ నాయకులు కృష్ణప్ప,మురళి,ఏఐటియుసి నాయకులు సాంబశివ,ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి సయ్యద్ రహీం,బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్,సిపిఎం పార్టీ నుండి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వరమ్మ,మహమ్మద్ అలీ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ యోగా గురువు రాందేవ్ బాబాకు భూములు కట్టబెడితే వామపక్ష పార్టీలు,ప్రజాసంఘాలతో కలసి



పోరాటం చేస్తామని హెచ్చరించారు. వ్యాపారవేత్త రాందేవ్ బాబా మదనపల్లె చేరుకున్న సందర్భంలో సబ్ కలెక్టర్,డియస్పీ,నియోజకవర్గ అధికారులు స్వాగతం పలకడంపై ఆక్షేపించారు. హార్సిలీహిల్స్‌లో వైసిపి ప్రభుత్వం యాత్ర సినిమా డైరెక్టరుకు భూ కేటాయింపులు చేస్తే వ్యతిరేకించిన అనాటి కూటమి నాయకులు నేడు పతాంజలి కార్పొరేట్ సంస్థకు అప్పగించడాన్ని ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థ కోసం భూ కేటాయింపు చేస్తే సమర్థించబోమని ప్రజా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. సీపీఐ నాయకులు పియల్ నరసింహులు,కృష్ణప్ప,మురళి,సాంబశివలు మాట్లాడుతూ టూరిజం ప్రాజెక్టు కింద హార్సిలీహిల్స్ ను మరింతగా అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం ఒక మతానికి సంబంధించిన పతాంజలి కార్పొరేట్ సంస్థకు భూములు అప్పగిస్తే అది ప్రజలకు తీవ్రమైన నష్టమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హార్సిలీహిల్స్ లో ఆయుర్వేద యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. యోగా కంటే ప్రజలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఎంతో ముఖ్యమని గుర్తుచేశారు. పేద ప్రజలు ఆహ్లాదకరంగా హార్సిలీహిల్స్ ను సందర్శించే అవకాశం లేకుండా దూరం చేయడమే కార్పొరేట్ సంస్థలకు అప్పగించడమని విమర్శించారు. బాస్ అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ యోగ అంతర్జాతీయ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం భూములు అప్పగించే బదులు పాఠశాలల్లో కళాశాలలో యోగా తరగతులు నిర్వహిస్తే మరింత అవగాహన పెరుగుతుందని గుర్తు చేశారు. పతాంజలి సంస్థను తమిళనాడు ప్రభుత్వం బ్యాన్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పేదలకు రెండు సెంట్లు భూమి ఇవ్వడాన్ని పాలక వ్యతిరేకించే ప్రభుత్వాలు కార్పొరేట్లకు ప్రభుత్వ భూములు ధారాదత్తం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ఆలోచనలను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలన్నారు...

# అన్న ప్రసాద పంపిణీ కోసం కూరగాయలు అందించేందుకు ముందుకు వచ్చిన దాతలు

## - హైదరాబాద్ ఎల్బీనగర్ మార్కెట్ కమిటీ వ్యాపారుల వితరణ

**మహానంది, జూన్ 27, (రిపబ్లిక్ న్యూస్):**

మహానందిలో నిత్యం భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాద పథకానికి అవసరమైన కూరగాయలను అందించేందుకు హైదరాబాద్ లోని ఎల్బీనగర్ పెద్ద మార్కెట్ లో ఉన్న కూరగాయల వ్యాపారులు ముందుకు వచ్చారని ఆలయ ఏఈఓ ఎరమల మధు, వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. మహానందిలో ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో



ప్రతిరోజు భక్తులకు పరిమితి లేకుండా అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్నామన్నారు. శని, ఆది, సోమవారాలలో 500 నుంచి 600 మందికి, మిగిలిన రోజుల్లో 300 నుంచి 400 మందికి అన్నప్రసాదాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. దీంతో అన్నప్రసాద వితరణ కోసం అవసరమైన కూరగాయలను ఎక్కువ మొత్తంలో అందించాలని కూరగాయల వ్యాపారులను కలిసి విజ్ఞప్తి చేయగా వారు సహృదయంతో స్పందించారన్నారు. ఈ మేరకు వేదపండితులు రవిశంకర్ అవధాని, హనుమంతు శర్మ, అన్నప్రసాదం ఇన్చార్జి రామశివ హైదరాబాద్ వెళ్లి వారిని కలిశారని చెప్పారు. ప్రస్తుతం కూరగాయలు అందిస్తున్న మేకల జంగారెడ్డితో పాటు మార్కెట్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, సభ్యులు బుచ్చయ్య, శ్రీశైలం నరసింహులు, భాస్కర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, రమేష్, ప్రశాంత్, శ్రీధర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మొదలైన వ్యాపారులు ముందుకు వచ్చారని వివరించారు. ఈ మేరకు దాతలకు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేసినట్లు తెలిపారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి..

## మదనపల్లె విజయభారతి పాఠశాల స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా..



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జూన్ 27** విజయపతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులను మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష అభినందించారు..విజయభారతి విద్యాసంస్థలు వివిధ శాఖలలకు విద్యార్థి నిర్వహించిన ఎన్నికలలో 40 మంది పోటీ పడ్డారు,ఈ ఎన్నికలలో 8 మంది విద్యార్థులు లీడర్స్ గా గెలుపొందారు,నేడు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాషా చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు నిలబరుచుకోవాలని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్ వి యూనివర్సిటీ విద్యార్థిగా రాజకీయాలలో విద్యార్థి నాయకుడిగా పనిచేసి నేడు రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్నారు అని గుర్తు చేశారు..రాజకీయ రాణించాలనుకునే విద్యార్థి నేతలు విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు.. నూతనంగా నియమితులైన విజయభారతి విద్యాసంస్థల ప్రిన్సిపల్ నిశ్చితను బిజెపి నేత చల్లపల్లినరసింహారెడ్డి,తెలుగుదేశం పరిశీలకులు గురుమూర్తి తో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ భాష సన్మానించారు,ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్ సేతు,పాఠశాల సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు....

# ఆషాడ శుక్రవారం పర్వదినం రోజున దుర్గలమ్మ,మారేమ్మ,ఎల్లమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

**రామసముద్రం(రిపబ్లిక్ న్యూస్)జూన్ 27** మండల కేంద్రంలోని బిసి కాలనీ వద్ద వెలిసిన దుర్గలమ్మ ఆలయం,తిరుమలరెడ్డి పల్లె మారేమ్మ,నరసాపురం ఎల్లమ్మ ఆలయాలలో ఆషాడ శుక్రవారం ఘనంగాపూజలు నిర్వహించారు. ఆలయ ముఖ ద్వారం దగ్గర మామిడి,వేపాకుతో తోరణాలు కట్టి ఆలయ శుద్ధి చేసి దుర్గలమ్మ కు పలురకాల పుష్పాలు,వేపాకుతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మ వారికి పొంగల్ నైవేద్యం పెట్టి మొక్కులుచెల్లించుకున్నారు. ఆలయ పూజారి భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే మండలంలోని తిరుమల రెడ్డిపల్లె గ్రామంలో వెలిసిన మారెమ్మ ఆలయంలో పూజారి శీనప్ప అమ్మ వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. భక్తులకు ఆలయ పూజారి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాత్రి అమ్మ వారి ఆలయంలో గ్రామస్తులచే భజన కార్యక్రమం నిర్వహించారు. నరసాపురం గ్రామంలో ఎల్లమ్మ దేవస్థానంలో ఆషాడ మాసం శుక్రవారం రోజున ఆలయ పూజారి అనిల్ స్వామి ఉదయం ఆలయ శుద్ధి చేసి పలు రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరణ చేసి అభిషేకాలు,అర్చనలు చేసి భక్తులకు అమ్మవారిని దర్శనం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# జూదం ఆడుతున్న వారి పై దాడి ఐదు మంది అరెస్ట్

**రామసముద్రం(రిపబ్లిక్ న్యూస్)జూన్27 :-**రామసము ద్రం మండలంలోని దిగువ పేట సమీపంలో ఉన్న చింత చెట్టు క్రింద పెద్ద ఎత్తున జూదం ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది మెరుపు దాడి చేసి ఐదు మంది జూదరులను అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. వారి నుంచి 5,580 /-రూపాయలు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.




# తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులను కలిసిన ఎన్నికల పరిశీలకులు గురుమూర్తి

**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జూన్ 27**

మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమస్తాగత ఎన్నికల ప్రక్రియ సమన్వయం కోసం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుని కలిసిన ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మెన్ గురుమూర్తి....ఆయనతో పాటు సురేష్ రాజు,మల్లికార్జున రెడ్డి,శ్రీనివాసులు నాయుడు, కుడుం శ్రీనివాసులు మరియు పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,తెలుగు యువత నాయకులు అరుణ్ నాదెండ్ల, మహబూబ్ ఖాన్ పాల్గొన్నారు..



# మహానందంగా సాగిన మహానందీ శ్వర దంపతుల పల్లకీసేవ

**మహానంది, జూన్ 27, (రిపబ్లిక్ న్యూస్):**

మహానందిలో శుక్రవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఆలయ ఇంచార్జ్ సూపరింటెండెంట్ పి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు నాగేశ్వర శర్మ, శాంతారాం భట్, అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. బలిహరణ పూజల అనంతరం ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాల భక్తులు కలిగి సేవలో పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించి తరించారు.

